కరీంనగర్ వార్త
గురువారం 20, అక్టోబర్ 2022 16 పేజీలు

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలి



16లో...

# సరిహద్దుల్లో మావోయిస్టుల అలజడి



**ప్రభాతవార్త, ఏజెన్సీ ప్రతినిధి :** తెలంగాణ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దుల్లో మావోయిస్టులు అలజడి సృష్టించినట్లు తెలిసింది. విశ్వసనీయ సమాచారం మేరకు ఛత్తీస్‌గఢ్ నుంచి గోదావరి దాటి దండకారణ్యంలోకి ప్రవేశించినట్లు సమాచారం. ఇటీవల కాలంలో 15 రోజుల క్రితమే విష జ్వరాలు ప్రబలి వైద్యం కోసం ఆస్పత్రికి వచ్చిన ఆరుగురు మావోయిస్టులను పోలీసులు పట్టుకున్న విషయం తెలిసిందే. ఈ సంఘటనతో అగ్రనేతలు పట్టుబడడం సంచలనం అయ్యింది. ఈ సంఘటన జరిగి నెల దాటక ముందే మరికొందరు అగ్రనేతలు సరిహద్దు ప్రాంతానికి వచ్చి సభ నిర్వహించినట్లు డివిజన్ కమిటీలతో సమాలోచన చేసినట్లు సమాచారం. అంతే కాకుండా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన యాపా నారాయణ అలియాస్ హరిభూషన్ మృతి చెందిన విషయం తెలిసిందే. హరిభూషన్ స్థానం ఖాళీగా ఉండటంతో భర్తీ చేసేందుకు ఆరునెలల కాలంగా అగ్రనేతలు కసరత్తు చేస్తున్నారు. ఆ స్థానం భర్తీ చేసేందుకు డివిజన్ కమిటీలతో చర్చలు జరిపినట్లు తెలిసింది.

గోదావరి దాటి ఏజెన్సీ అడవుల్లోకి అగ్రనేతలు

కొత్తగా రాష్ట్ర కార్యవర్గం కోసం కార్యాచరణ రూపకల్పన

రాష్ట్ర కమిటీలో కార్యదర్శి కోసం ఇద్దరి పేర్లు తెరపైకి

2లో..

## విద్యార్థులు ఇష్టపడి చదివేలా తరగతి గదులను తీర్చిదిద్దాలి

అంగన్వాడీల్లో పోషకాహారం మరింత ఎక్కువ అందించాలి

సామ్, మామ్ పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలి

అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలకు అంకెలు, అక్షరాలను పరిచయం చేయాలి



2లో..

**ముస్తాబాద్, ప్రభాతవార్త :** ఆవునూర్ అంగన్వాడి కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అంగన్వాడీ కేంద్రాలలో నమోదైన వందశాతం పిల్లలు హాజరు అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ అంగన్వాడి కేంద్రాల టీచర్లకు సూచించారు. బుధవారం ఆవునూర్ ఉన్నత పాఠశాల ఆవరణలోని అంగన్వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సందర్శించారు. పిల్లల హాజరు నమోదు సహా ఇతర రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. కేంద్రాలలో సామ్, మామ్ పిల్లలు ఎంతమంది ఉన్నారని టీచర్‌లను ప్రశ్నించారు. ఎవ్వరూ లేరని వారు సమాధానం ఇచ్చారు. అంగన్వాడి కేంద్రాలలో పోషకాహారంతో సామ్ (సీవర్ ఎక్యూట్ మాల్ న్యూట్రీషియన్) మామ్ (మాడరేట్ ఎక్యూట్ మాల్ న్యూట్రీషియన్) పిల్లలు ఉన్నా భయపడొద్దని చెప్పారు. అలాంటి పిల్లలు ఉంటే వారికి పోషకాహారం మరింత ఎక్కువ అందించి స్వస్థత పొందేలా చూడాలని చెప్పారు.

## అంకిత భావంతో విధులు నిర్వర్తించాలి

జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

**గంభీరావుపేట, ప్రభాతవార్త :** అంకితభావంతో విధులు నిర్వహించాలని అలాంటి వారిని రివార్డులు తప్పక వరిస్తాయని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. స్టేషన్‌కు విచ్చేసిన ఎస్పీకి ఎస్ఐ మహేష్ పూలమొక్కతో స్వాగతం పలికారు.



16లో...

## మన ఊరు-మన బడి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** మన ఊరు – మన బడి కార్యక్రమం కింద ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతగా పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి అధికారులను ఆదేశించారు.



2వ పేజీలో...

# విద్యార్థులు ఇష్టపడి చదివేలా తరగతి గదులను తీర్చిదిద్దాలి

మొదటి పేజీ తరువాయి...

సామ్, మామ్ పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. మెనూ ప్రకారం పిల్లలకు భోజనం అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలకు అంకెలు, అక్షరాలను పరిచయం చేయాలన్నారు. గర్భిణీలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టిక ఆహారం అందించి రక్తహీనత బారినపడకుండా చూడాలన్నారు. హైస్కూల్ క్యాంపస్‌లో అంగన్వాడీ కేంద్రాలు ఉండేలా చూడాలని ప్రభుత్వం చూస్తోందన్నారు. ఇది వరకే ఈ అంగన్వాడీ కేంద్రాలు ఇక్కడ ఉండడాన్ని సానుకూలంగా భావించాలన్నారు. క్యాంపస్‌లో ఉమ్మడి వసతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. ఇక్కడ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో రూ.21 లక్షల 80 వేల రూపాయలతో చేపట్టిన వసతి గృహ రెనో వేషన్, ఆధునికీకరణ పనులను పరిశీలించారు. వసతి గృహం





ప్రహారీని ఆనుకుని లోపలి వైపు పూల మొక్కలు నాటాలన్నారు. ప్రహారీపై విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం పెంపొందించే స్లోగన్‌లు రాపించాలని చెప్పారు. విద్యార్థులకు క్లోజ్డ్ బాత్రూంలు ఏర్పాటు చేయాలన్నారు. మరుగుదొడ్లు క్లీన్‌గా ఉండేలా చూడాలన్నారు. అన్ని బీసీ, ఎస్సీ వసతి గృహాలలో విద్యార్థుల విజ్ఞానాన్ని పెంపొందించేలా అవసరమైన పుస్తకాలను ఎంపిక చేసి అందజేయాలని బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వెంకటస్వామికి సూచించారు. తదుపరి మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనుల గూర్చి అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మమేకమై కాసేపు వారిచే అక్షరాలు దిద్దించి అందరినీ అబ్బురపరిచారు. ఈ సందర్శనలో జిల్లా కలెక్టర్ వెంట డిఈవో రాధాకిషన్, పిఆర్ ఈఈ సూర్య ప్రకాష్, డిపిఆర్వో దశరథం, ఎంపిడివో నీర్ల రమాదేవి, పిఆర్ఏఈ ఇనయ్ తుల్లా, ఆర్ అండ్ బి ఏఈ నరేందర్, బాలుర వసతి గృహం వార్డెన్ కరుణాకర్, పోతుగల్ సర్పంచ్ తన్నీరు గౌతంరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు ఉన్నారు.

# ఓటర్ ఐడీకి ఆధార్ అనుసంధానం చేపించండి

కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త



ఓటరు ఐడీ కార్డుకు ఆధార్ అనుసంధానం చెయ్యాలని జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో కరీంనగర్, చొప్పదండి, మానకొండూర్, హుజురాబాద్ అసెంబ్లీ నియోజక వర్గాల తహశీల్దార్లు, వివిధ జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో సవరణలను గుర్తించాలన్నారు. ఓటరు గుర్తింపు కార్డుకు ఆధార్ అనుసంధానంపై రూరల్ ఏరియాలో అధికారులు ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించారు. అవసరమైన చోట కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రం పట్టణంలో 2కిలోమీటర్ల లోపల ప్రజలకు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జివి శ్యాంప్రసాద్‌లాల్, ఆర్డీఓ ఆనంద్‌కుమార్, కలెక్టరేట్ ఏఓ నారాయణస్వామి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

# దోపిడికి పాల్పడిన వ్యక్తి అరెస్ట్



**కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త:** లిఫ్ట్ ఇచ్చిన వాహనదారుడిపై దాడి చేసి దోపిడికి పాల్పడిన సాయికిరణ్ అనే పాత నేరస్తుడిని కరీంనగర్ టూటౌన్ పోలీసులు బుధవారం రోజున చాకచాక్యంగా పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం మంగపేట గ్రామానికి చెందిన సాయిప్రసన్న శర్మ వ్యక్తిగత పనులపై మంగళవారం కరీంనగర్ కు వచ్చాడు. కరీంనగర్‌లోని గీతా భవన్ వద్దకు రాగా ఓవ్యక్తి అర్జెంటుగా వెళ్ళాలి అంటూ రాంనగర్ వరకు లిఫ్ట్ ఇవ్వమని కోరాడు. అతని మాటలు నమ్మిన బాధితుడు లిఫ్ట్ ఇచ్చాడు. రాంనగర్‌లోని మార్క్‌ఫెడ్ దగ్గరికి వెళ్ళగానే దాడి చేసి అతని మెడలోని బంగారు గొలుసును లాక్కొని పారిపోయినాడు. ఈ మేరకు బాధితుడు కరీంనగర్ టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాధు చేయగా సీసీ ఫుటేజీ ఆధారంగా నిందితుడు సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామానికి చెందిన లక్కపాక కిరణ్‌కుమార్‌గా గుర్తించిన పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి బంగారు గొలుసు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు టూటౌన్ సీఐ లక్ష్మీబాబు తెలిపారు.

# మన ఊరు-మన బడి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి





మొదటి పేజీ తరువాయి...

బుధవారం కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా అధికారులు,మండల అధికారులతో మన ఊరు-మనబడి కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్ట్రికల్ రిపేర్, త్రాగునీరు సౌకర్యం,డైనింగ్ హాల్ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల భవనాలు,ప్రహారీ గోడలను నిర్మించాలని,మరమ్మత్తులు ఉంటే చేపించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు బిఎస్ లత, అరుణశ్రీ, జిల్లా అధికారులు, మండల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సరిహద్దుల్లో మావోయిస్టుల అలజడి

మొదటి పేజీ తరువాయి...

అంతే కాకుండా ఎరుపు రంగు రెడిమేడ్ స్థూపాన్ని రూపొందించి నివాళులు అర్పించినట్లు సమాచారం. రాష్ట్ర బాధ్యతలను ఎవరికి కట్టబెట్టాలనేది సందిగ్ధంలో ఉన్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా రాష్ట్ర కార్యదర్శి కోసం రాష్ట్ర చీఫ్‌గా పనిచేస్తున్న బడే చొక్కారావు అలియాస్ దామోదర్, మరొక వ్యక్తి కూడా తెరపైకి వచ్చినట్లు తెలిసింది. ఈ క్రమంలో దండకారణ్యంలో అగ్రనేతలు సమావేశమైనట్లు తెలవడంతో ఏజెన్సీ ప్రాంతంలోని గ్రామాలు ఉలిక్కిపడ్డాయి. ఒకవైపు పోలీసులు, రాష్ట్ర బాస్‌లు పర్యటిస్తుండగా.. మరోవైపు మావోయిస్టు అగ్రనేతలు అడవుల్లోకి ప్రవేశించడం అలజడి రేపింది.

# సర్దార్ సత్రం ప్రజల ఆస్తి

**- ప్రభుత్వమే కాపాడాలి - ఎమ్మార్పీఎస్ నేతల డిమాండ్**

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణం మధ్యలో ఉన్న సర్దార్ సత్రం ప్రజల పన్నులతో కొనుగోలు చేసిందని,ప్రజల ఆస్తి అని,ప్రభుత్వం కాపాడాలని ఎమ్మార్పిఎస్ జగిత్యాల జిల్లా కన్వీనర్ దూమాల గంగారాం కోరారు.బుధవారం సర్దార్ సత్రంను సందర్శించి జగిత్యాల ప్రజల కోరిక మేరకు సర్దార్ సత్రంగానే ఉంచాలన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ స్మారకార్థంగా ఏర్పాటు చేసిన అప్పటి నిర్మాణ కమిటీలో వైశ్యులు,పలువురు ప్రముఖులు ఉన్నారని అన్నారు.భూమి కొనుగోలు చేసిన పిదప సత్రం నిర్మించాలని రాంబజార్‌కు చెందిన ప్రజలు కమిటీ సభ్యులుగా కొనసాగుతారని చెప్పారు.భూమి కొనుగోలు పత్రంలో ఎక్కడా వైశ్యులు,వైశ్య సమాజం,ఆర్యవైశ్య సంఘం పేరు రాయబడలేదని,ఎండోన్మెంట్ రికార్డుల్లో ఉందన్నారు.వంశపారంపర్య వ్యవస్థలేదని,ధర్మకర్తలు లేరని,ప్రభుత్వ అదికారుల అజమాయిషీలో సత్రం కొనసాగిందని,ఇది ప్రభుత్వ ఆస్తి అని అన్నారు.రాజకీయ లబ్ధికోసం కొందరు ప్రజల ఆస్తిని వైశ్యుల పరం చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు వైశ్యులకు అనుకూలంగా జీవో ఇప్పించాడని,ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ అండగా నిలుస్తున్నాడని దీన్ని తీవ్రంగా ఖండించారు.జిల్లా కలెక్టర్ సర్దార్ సత్రం భూమిని తక్షణమే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని గంగారాం డిమాండ్ చేశారు.లేని యెడల ఎమ్మార్పిఎస్,ఎఎస్పి ఆధ్వర్యంలో నిరసన,ధర్నా కార్యక్రమాలు ఉంటాయని గంగారాం హెచ్చరించారు.ఆయన వెంట ఎమ్మెస్పి,ఎమ్మార్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్,ఎమ్మెస్సి,ఎమ్మార్పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సురుగు శ్రీనుజగన్,ఎమ్మెస్సి,ఎమ్మార్పిఎస్ జిల్లా కార్యదర్శి బోనగిరి కిషన్,ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జి దీకొండ మహేంధర్,మండల రూరల్ ఇంచార్జి దుమాల రాజు,బుగ్గారం మండల ఇంచార్జి చీర లక్ష్మణ్,సురేష్ తదితరులు ఉన్నారు.




# కేయూలో ప్రీ రిపబ్లిక్‌డే ఎంపికలు..

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 19, ప్రభాతవార్త:**

కేయూ ప్రాంగణంలో ప్రీ రిపబ్లిక్‌డే ఎంపికలు జరిగినట్లు విశ్వవిద్యాలయ జాతీయ సేవాపథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఈసం నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వవిద్యాలయ పరిధిలోని మొత్తం 11జిల్లాల నుంచి 150మంది వాలంటీర్లు పాల్గొనగా ముగ్గురు మహిళల వాలంటీర్లు, ముగ్గురు పురుష వాలంటీర్లను ఎంపిక చేసినట్లు తెలిపారు. వీరు నవంబర్‌లో గుజరాత్ రాష్ట్రంలో జరుగు శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటారని, ఈ కార్యక్రమంలో జాతీయ సేవాపథకం సమన్వయ అధికారి డాక్టర్ ఈసం నారాయణ, యూత్ ఆఫీసర్ సంజయ్, సతీష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలి

**- టిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్**

జమ్మికుంట, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సిఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి టిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని టిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు టిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ గెల్లు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా బుధవారం చౌటుప్పల్ మండలంలోని కొయ్యలగూడెం గ్రామంలో టిఆర్ఎస్వీ నాయకులతో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్వీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.... దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ సిఎం కేసీఆర్ ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సిఎం కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డిని ఆదరించి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిఆర్ఎస్వీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట పత్తి వ్యవసాయ మార్కెట్ కు వరుసగా ఏడు రోజులు సెలవు

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్కు నేటి నుండి ఏడు రోజుల పాటు వరసగా సెలవులు ప్రకటిస్తున్నట్లు మార్కెట్ చైర్మన్ వాల బాలకిషన్ రావు తెలిపారు. వర్షాలు పడి పత్తి తడిసి ముద్దై నిమ్ములుగా వస్తూ తేమ శాతం ఎక్కువగా వస్తున్నందున వాతావరణ పరిస్థితులు అనుకూలించక పత్తి ఖరీదు వ్యాపారుల కోరిక మేరకు రెండు రోజులు మార్కెట్ యార్డులో క్రయవిక్రయాలు జరుపమని తెలిపారు.




కావున రైతు సోదరులు గమనించి గురువారం, శుక్రవారం రోజు వరకు మార్కెట్ యార్డ్ బంద్ ఉంటుందని తెలిపారు. అలాగే శనివారం మార్కెట్ యార్డుకు సెలవు, ఆదివారం సాధారణ సెలవు, సోమవారం దీపావళి పండుగ సందర్భంగా మార్కెట్ సెలవు, మంగళవారం అమావాస్య సందర్భంగా మార్కెట్కు సెలవు, బుధవారం నోముల ఎత్తుకొనుట సందర్భంగా మార్కెట్ యార్డుకు సెలవు, గురువారం మార్కెట్లో క్రయ విక్రయాలు పున: ప్రారంభం అగును, కావున రైతు సోదరులు గమనించి బంద్ ఉన్న రోజులలో ఎలాంటి సరుకులను మార్కెట్ యార్డుకు తీసుకుని రాకూడదని తెలిపారు. కావున రైతు సోదరులు గమనించి సహకరించాలని కోరారు.

# మార్కెట్ పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించిన అడ్తి, ఖరీదుదారులు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మార్కెట్ కమిటి పాలకవర్గం పదవీకాలం ముగియడంతో చివరి రోజు తీపి గుర్తుగా అడ్తిదారులు, ఖరీదుదారులు మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్ పాలకవర్గానికి మార్కెట్ కార్యదర్శికి శాలువాలతో, పూలదండలతో సన్మానం చేసి స్వీట్లు తినిపించారు. మార్కెట్ సిబ్బంది మాకు ఎప్పటికి అందుబాటులో ఉండి మాకు ఎలాంటి కష్టం రాకుండా మాకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సిబ్బంది, ఆడ్తిదారులు, ఖరీదు దారులు తదితరులు పాల్గొన్నారు.

# బూటకపు ఆరోపణలు మానుకోవాలి

**కార్మికుల సంక్షేమం కొరకు పని చేయాలి:గౌతం శంకరయ్య**

రామగిరి, అక్టోబర్19, ప్రభాతవార్త



టీబీజీకేఎస్ యూనియన్పై బూటకపు ఆరోపణలు మానుకోవాలని, అదే విధంగా కార్మికుల సంక్షేమం కొరకు పని చేయాలని ఆర్జీ3,ఏపిఎ టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య హితుపలికారు. వివరాల్లోకి వెళ్ళితే బుధవారం రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీలో గల టీబీజీకేఎస్ యూనియన్ కార్యలయంలో నాయకులతో కలిసి మాట్లాడారు. అడ్రియాల లాంగ్వాల్ ప్రాజెక్టులో పని చేస్తున్న యూనియన్ నాయకులపై, ఫిట్ సెక్రటరీపై వస్తున్న ఆరోపణలు అవస్తవమని అన్నారు. ఏ ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం మానుకోవాలని హితుపలికారు. ఆధారాలు ఉంటే బహిరంగ చర్చకు వస్తే తాము సిద్దమని అన్నారు. ఆధారాలు లేకుండా బూటకపు ఆరోపణలు చేయడం మానుకొని కార్మికుల సంక్షేమం కొరకు కృషి చేశారు..

# 25న సూర్యగ్రహణంతో కొండగట్టు ఆలయం మూసివేత

మల్యాల, ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో 25న సంపూర్ణ కేతు గ్రస్త సూర్యగ్రహణం ఉన్నందున ఆర్జిత సేవలను నిలివేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం తొమ్మిది గంటల లోపు నిత్య ఆరాధన, నివేదన అనంతరం ఆలయాన్ని మూసివేసి అదే రోజు రాత్రి ఆలయ మహా సంప్రోక్షణ, తిరుమంజనం కార్యక్రమాలను నిర్వహించి మరుసటి రోజు ఈ నెల 26న ఉదయం నుండి భక్తులకు ఆలయంలో సర్వదర్శనం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు.

# హుజూరాబాద్ ప్రజలను మోసం చేస్తున్న ఈటల

**- ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి**

హుజూరాబాద్, ప్రభాతవార్త :



ఎన్నికల ముందు ఈటల రాజేందర్ హుజూరాబాద్ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి నేటికి ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. బుధవారం హుజూరాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎడ్ల బండి రైతు బొమ్మను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సిఎం కెసిఆర్ ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. జమ్మికుంట మార్కెట్ యార్డులో 65 లక్షల రూపాయల నిధులతో భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశామన్నారు. స్థానిక ఎమ్మెల్యే హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో గెలిచినప్పటి నుండి ఇప్పటి వరకు ఒక్క లక్ష రూపాయల అభివృద్ధి పని కూడా చేయలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి మూడు వేల ఫించన్ ఇప్పిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ఆయన అన్నారు. మునుగోడులో కోటి రూపాయలతో దొరికిన వ్యక్తి ఈటల రాజేందర్ అనుచరుడేనని తెలిపారు. హుజూరాబాద్ అభివృద్ధిపై మునుగోడులో చర్చకు సిద్దమా అని సవాల్ విసిరారు. ఈటల రాజేందర్ అక్రమంగా సంపాదించిన డబ్బుతో మునుగోడు ప్రజలను కొనే ప్రయత్నం చేస్తున్నారని ఆయనతెలిపారు. ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, జెడ్పి చైర్ పర్సన్ కనుమల్ల విజయ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బర్మావత్ రమ, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, జెడ్పిటిసి బక్కారెడ్డి, ఎంపిపి ఇరుమల్ల రాణి, సింగిల్ విండో అధ్యక్షుడు ఎడవెల్లి కొండాల్‌రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్లు, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# ప్రాంతీయ హమాలీ కార్మికులకు న్యాయం చేయాలి

**- తహసీల్దార్‌కు వినతి**

రుద్రంగి, ప్రభాతవార్త :



ప్రాంతీయ హమాలీ కార్మికులకు న్యాయం జరిగేలా చూడాలని శ్రీలక్ష్మీనరసింహ హమాలీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హమాలీ సంఘం అధ్యక్షుడు పూదారి రాజిరెడ్డి మాట్లాడుతూ నిత్యావసర ధరలు పెరగడం వలన సమాన పనికి సమాన వేతనం లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నామన్నారు. న్యాయబద్దమైన ఆలోచన లేకుండా గత 4 సంవత్సరాల నుంచి ఒక క్వింటాల్‌కు 42 రూపాయలకే హమాలీ కూలీ పనిచేస్తున్నామని, ఇప్పుడు కొంతమంది దళారీ వ్యవస్థకు పాల్పడుతూ కమీషన్లకు ఆశపడి నివాస హమాలీల పొట్టకొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిహార్, యూపీ నుండి తక్కువ కూలీకి పిలిపిస్తామని రుద్రంగి ప్రాంత హమాలీలను వద్దంటున్నారని పేర్కొన్నారు. కొన్ని గ్రామాల్లో క్వింటాల్‌కు 45 రూపాయలు ఉన్నా మాకు గత 4 సంవత్సరాలుగా కొనసాగుతున్న రేటు ఇవ్వమని అంటున్నారని, వలస కార్మికులకు కాకుండా ప్రాంతీయ కార్మికులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

# మల్లికార్జున్ ఖర్గే ఎన్నిక పట్ల హర్షం

చందుర్తి, ప్రభాతవార్త :

ఏఐసిసి అధ్యక్షులుగా మల్లిఖార్జున్ ఖర్గే ఎన్నిక పట్ల చందుర్తి మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జున్ ఖర్గే నేతృత్వంలో పార్టీ బలపడుతుందని జడ్పిటిసి నాగం కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలశాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్ నాయకులు సత్యంగౌడ్, గొట్టె ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

# కమిషనర్‌కు మద్దతుగా మున్సిపల్ కార్మికుల నిరసన

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్‌రావుకు మద్దతుగా వేములవాడ మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులతో స్నేహభావంగా ఉండే మంచి అధికారికి ఇలా జరగడం దురదృష్టకరం అన్నారు. మున్సిపల్ వ్యవస్థ పట్ల అవగాహన కలిగి ఉండి ఉదయాన్నే మాతో కలిసి తిరిగిన అధికారిని ఏసీబీకి పట్టించడం కక్షపూరితంగా జరిగిందని ఆరోపించారు. అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి కమిషనర్ శ్యాంసుందర్‌రావు పట్ల మానవతా కోణంలో పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. సుమారు వంద మంది కార్మికులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

వీణవంక, ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వీణవంక మండలంలో వెంటనే ప్రారంభించాలని మండల కాంగ్రెస్ పార్టీ కార్యానిర్వాహక అధ్యక్షులు ఎండి. సాహెబ్ హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వరి ధాన్యం కొనుగోలు ప్రారంభించాలని, దాదాపు 10 రోజులు అవుతుందని కోతలు ప్రారంభమయి అయిన ఇంత వరకు ప్రారంభం కాకపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారని అన్నారు. వర్షాలకు భయపడి రైతులు పండించిన పంటను క్వింటాల్‌కు 1500, 1600 రూపాయలు దళారులు అమ్ముకుంటున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వానికి రైతులపై ప్రేమ ఉంటే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# భారత్ జోడో యాత్ర తెలంగాణ అడ్మినిస్ట్రేషన్ కమిటీ చైర్మన్‌గా శ్రీధర్‌బాబు

**అడ్మినిస్ట్రేషన్ కమిటీ చైర్మన్‌గా మంథని ఎమ్మెల్యే ఎఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు**

మంథని - ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ అదినేత రాహుల్‌గాంధీ కన్యకుమారి నుండి కాశ్మీర్‌వరకు చేపట్టిన భారత్ జోడో యాత్ర తెలంగాణలో ఈనెల 23న ప్రవేశించ నుండగా ఈ యాత్రకు తెలంగాణ రాష్ట్రం సరిహాద్దుల వరకు కోఆర్డినేషన్‌తో పాటు అడ్మినిస్ట్రేషన్ కమిటీ చైర్మన్‌గా మంథని ఎమ్మెల్యే ఎఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబును నియమించారు. కాగా కర్నాటక రాష్ట్ర కాంగ్రెస్ ఇంఛార్జీగా ఉన్న శ్రీధర్‌బాబు ఆ రాష్ట్రంలో రాహుల్ గాంధీ పాద యాత్రను ఆయన దగ్గరుండి చూసు కున్నాడు. అక్కడ పూర్తిస్థాయిలో రాహూల్ గాంధీ భారత్ జోడో యాత్రను విజయ వంతం చేయ టంలో శ్రీధర్‌బాబు చూపిన చొరవను అధిష్టానం దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్రంలో రాహూల్ గాంధీ జోడో యాత్ర పూర్తి అయ్యేవరకు శ్రీధర్ బాబును అడ్మిని స్ట్రేషన్ తోపాటు కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్‌గా నియమించారు. ఇదిలా ఉండగా



రాహూల్‌గాంధీ పాదయాత్రలో కర్నాటక రాష్ట్రంతో పాటు తెలంగాణలో కూడ కీలకభూమిక పోషించే అవకాశం తమ నాయకుడికి రావటంతో మంథని నియోజక వర్గంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తు న్నారు. అదేవిధంగా తెలంగాణలో జరిగే భారత్ జోడో పాద యాత్రలో మంథని నియోజకవర్గం నుండి పాల్గొనటానికి కాంగ్రెస్ శ్రేణులు సిద్దంగా ఉన్నారు.

## మృతిచెందిన రైతు కుటుంబానికి రైతుభీమా అమలు

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని మండలం గాజులపల్లి గ్రామంలో ఇటీవల ఎర్రం శెట్టి రాజయ్య అనే రైతు మరణించగా అతని బార్య ఎర్రంశెట్టి సునితకు రైతుభీమా అమలుకు సంబంధించి బుధవారం పత్రాలను పూర్తి చేయటం జరిగిందని సర్పంచ్ కారెంగుల సుధాకర్ తెలిపారు. వ్యవసాయ అధికారుల సమక్షంలో పత్రాలపైన నామిని సంతకాలు తీసుకోవటం జరిగిందని త్వరలోనే రైతుభీమా కింద రూ.5లక్షలు జమ అవుతాయని సర ్పంచ్ తెలిపారు. ఈ కార క్రమంలో ఇంఛార్జీ ఏవో శ్రీకాంత్, ఎఇవో సుధీర్, రైతు సమన్వయ అధ్యక్షుడు దొడ్డ లింగయ్య, టిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యకార్యచరణ సమితి కరపత్ర ఆవిష్కరణ

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని పెరిగిన మున్సిపల్ ఇంటిపన్నులు వెంటనే తగ్గించాలని కోరుతూ అన్ని కుల సంఘాల ఆద్వర్యంలో ఏర్పరిచిన ఐక్యకార్యచరణ సమితి సభ్యులు వరలక్ష్మి ఫంక్షన్ హాల్ నందు ఉద్యమ కార్యచరణ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్బంగా సమితి సభ్యులు మాట్లాడుతూ పట్టణంలో పెరిగినటువంటి పన్నులకు వ్యతిరేకంగా పెరిగిన పన్నులను నిరసిస్తూ నేడు ఉదయం 10 గంటలకు వరలక్ష్మి ఫంక్షన్ హాల్ నుండి బైక్‌ర్యాలి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ బైక్‌ర్యాలీలో పట్టణంలోని మేదావులు, అన్ని కుల సంఘాలు ,యువజనసంఘాల నాయకులు ప్రజలందరూ పాల్గోని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు డిసిఒ ఇంద్రసేనారెడ్డి, ఐక్యకార్యచరణ సమితి సభ్యులు చేపూరి సత్యనారాయణ,కటుకం మహేష్, ఎన్నం మునిందర్, పద్మశాలి సంఘం అద్యక్షులు దండె రాజయ్య, రెడ్డి సంఘం అద్యక్షులు గుర్రం రవీందర్ రెడ్డి, వైశ్య సంఘం అద్యక్షులు సిరిపురం రాజు, మ్యాదరి సంఘం అద్యక్షులు మొలుమురి రమేష్ , నాయిబ్రహ్మణ సంఘం అద్యక్షులు గర్శకుర్తి కనుకయ్య, అంబేద్కర్ సంఘం అద్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్, నాయకులు దూస రాము, గుర్రం మల్లారెడ్డి, రత్నాకర్ రెడ్డి, చిల్లశ్రావణ్, కొక్కుల కనకయ్య, కొండ గంగయ్య, గుర్రం ఆనందరెడ్డి, కట్ట చిరంజీవాచారి, తాటిపెల్లి శివ, పోతు రాజు, సిరిపురం శ్రీనివాస్, కొక్కుల రామ్మోహన్, బొల్లం సాంబమూర్తి, ఇప్పనపల్లి రాజేశం, బొద్దుల వెంకటేశం, కొత్తూరి శ్రీనివాస్, గుండేటి వెంకటరమణ, పులిపాక లక్ష్మినారాయణ, ఎలిగేటి కృష్ణహరి, శ్రీనివాస్, బోగహరికిషన్, సుంకే సురేష్, గుర్రం సమర్‌రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

## రచ్చపల్లిలో రెండవ అంగన్‌వాడీ కేంద్రానికి భూమిపూజ

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలం రచ్చపల్లి గ్రామంలో రెండవ అంగన్‌వాడీ కేంద్రానికి బుధవారం సర్పంచ్ కనవేన శ్రీనివాస్ భూమి పూజ చేశారు. రచ్చపల్లి ఆర్‌అండ్‌ఆర్ కాలనిలో రెండవ అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు కోసం ఆర్‌జి 3 జిఎం దృష్టికి తీసుకరాగా రెండవ అంగన్‌వాడీ కేంద్రానికి రూ.12లక్షలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. రెండవ అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణం కోసం భూమిపూజ చేసి పనులు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మిర్యాల ప్రసాదరావు, ఉపసర్పంచ్ గుర్రం సదానందం, వార్డు సభ్యులు సల్వాల లావణ్య,, వడ్లకొండ సునిత, అంగన్‌వాడీ టీచర్ నామని సరిత, అషాడపు సునిత, గుర్రం దేవేందర్, దాసరి ప్రసాద్, చెరుకు వెంకటేశ్వర్లు,జెఇ రవిందర్, కంట్రాక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన ముద్దం కుమార్

చొప్పదండి ప్రభాతవార్త:



టిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్‌మండల శాఖ అద్యక్షులు ముద్దం కుమార్ చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ మేరకు మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే రవిశంకర్‌పర్యటించి ఆయన నివాసాన్ని సందర్శించగా టిఆర్ఎస్ శ్రేణుల సమక్షంలో ఘనంగా పట్టు వస్త్రాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌మాట్లాడుతూ దళితుల అభివృద్ధి కోసం రాష్ట్ర సర్కార్ కృషి చేస్తుందని అన్నారు. వారిని వ్యాపార వేత్తలుగా ఎదిగేందుకే దళితబందును ప్రవేశపెట్టారని తెలిపారు. దళితులు నిరాశ పడవద్దని దశల వారిగా అర్హత కలిగిన వారందరికి దళితబందు అమలు చేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో పలు ప్రజా ప్రతినిదులు టిఆర్ఎస్ నాయకులు పాల్గోన్నారు.

కోరుట్ల వార్త

## మల్టీపర్పస్ వర్కర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

వీర్నపల్లి, ప్రభాతవార్త:



వీర్నపల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్నల్‌దాస్ గణేష్ ఆధ్వర్యంలో మండల మల్టీపర్పస్ వర్కర్స్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లద్దూరి నర్సయ్య, ఉపాధ్యక్షుడిగా లింగవ్వ, లక్ష్మణ్, ప్రధానకార్యదర్శిగా గద్దెగారి శేఖర్, ప్రచార కార్యదర్శిగా కమల్,కోశాధికారిగా తిరుపతి, సహాయకార్యదర్శిగా నర్సవ్వలు వ్యవహరించనున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రాగి జావతో అనారోగ్యం దూరం

వీర్నపల్లి, ప్రభాతవార్త:



రాగిజావతో అనారోగ్యం దూరమవుతుందని ఎంపీటీసీ అరుణ్‌కుమార్ అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో బుధవారం విద్యార్థులకు రాగి జావను పంపిణీ చేశారు. జావను సమకూర్చిన సత్యసాయి సేవా సమితిని అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రవి, వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు కృష్ణవేణి, పద్మ, శ్రీనివాస్, అక్బర్, గజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఓసిపి2ను సందర్శించిన రిటైర్డ్ డైరెక్టర్

రామగిరి, అక్టోబర్19, ప్రభాతవార్త



సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని ఓసిపి2 ఉపరితల గనిని రిటైర్డ్ డైరెక్టర్ గోపాలరావు ఆర్జీ3 జీఎం తన్నీరు వెంకటేశ్వరరావుతో కలిసి సందర్శించారు. వివరాల్లోకి వేళ్ళితే బుధవారం రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని ఓసిపి2, ఉపరితల గనిని ఏరియా జీయంతో కలిసి సందర్శించిన ఆయన ముందుగా వ్యూపాయింట్ వద్ద నుంచి కార్మికులు వివిధపని స్థాలాల్లో నిర్వహిస్తున్న పలు విధులను పరిశీలించారు. అనతరం ఓసిపి1 గనిని సందర్శించారు. ఈయన సింగరేణి టెక్నికల్ డైరెక్టర్‌గా 95 నుంచి 96 వరకు, అదే విధంగా 96 నుంచి 98 వరకు కంపెనీ అడ్వైజర్‌గా విధులు నిర్వహించారు. ఆయన వేంట ఎస్‌ఓటూ జీఎం గుంజపడిగే రుఘుపతి, ఓసిపి1 పిఓ రాధకృష్ణ,శ్రీనివాస్ నాగరాజు, తదితరుల పాల్గోన్నారు.

## రహదారుల వెంట ధాన్యాన్ని ఆరపోస్తే కఠిన చర్యలు

హుజూరాబాద్, ప్రభాతవార్త :

రైతులు పండించిన ధాన్యాన్ని ప్రధాన రహదారులపై అరబోస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ సిఐ శ్రీనివాస్ హెచ్చరించారు. బుధవారం పరకాల క్రాస్ రోడ్డు నుండి కమలాపూర్‌కు వెళ్ళే రహదారిపై వరి ధాన్యాన్ని అరబోసిన రైతులను హెచ్చరించి తొలగించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ... మండలంలోని గ్రామాలలో వరి కోతలు మొదలైనందున కోసిన వరి ధాన్యాన్ని రహదారులపై ఆరబెడుతున్నారని, రాత్రి సమయాల్లో ఆ రహదారుల వెంట ప్రయాణించే వాహనదారులు ధాన్యం కుప్పలను గమనించకుండా ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. ధాన్యాన్ని రోడ్ల వెంట ఆరబోస్తుండటంతో వాహనదారులు ప్రమాదాలకు గురై గాయాల పాలవడంతో పాటు ప్రాణాలను సైతం కొల్పోతున్నారని ఆయన తెలిపారు. రైతులు పంట ధాన్యాన్ని తమ పొలం వద్దనే ఆరబోసుకోవాలని సూచించారు. రోడ్లపై ధాన్యాన్ని ఆరబోస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# జగిత్యాల వార్త

## మల్లిఖార్జున్ ఖార్గే ఎన్నికపై కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు



కొడిమ్యాల ప్రభాతవార్త:

కొడిమ్యాల మండల కేంద్రంలో ఇటీవల అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలు జరుగగా సీనియర్ రాజకీయ నాయకులు గతంలో పార్లమెంట్ ఉభయ సభలలో ప్రతిపక్ష నాయకుడిగా, కేంద్ర మంత్రిగా, 9 సార్లు కర్ణాటకరాష్ట్ర ఎమ్మెల్యేగా, సేవలందించిన దళిత నేత రాజ్యసభ సభ్యులు శ్రీమల్లిఖార్జున్ ఖార్గే ఎన్నిక ఐన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి మేడిపెల్లి సత్యం ఆధ్వర్యంలో టపాసులు పేల్చి సంబరాలు చేసుకొన్నారు. ఆయన మాట్లాడుతూ దళిత నేతకి కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమింపబడటం హర్షించ దగ్గ విషయం అని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు దళితుల అభివృద్ధికి పాటు పడు తుందని చెప్పడానికి ఇది నిదర్శనం అని మల్లిఖార్జున్ ఖార్గే నేత్రుత్వంలో రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ గోగూరి మహిపాల్‌రాడ్డి, మాజీ సర్పంచ్ పిడుగు ప్రభాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నాగభూషన్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి చంద్రమోహన్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, బండి లక్ష్మిరాజం, నల్లవెల్లి రవీందర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ముత్యం శంకర్‌గౌడ్, మండల అధ్యక్షులు గాజుల అజయ్‌గౌడ్, వెంకీ సోమా, బత్తిని అనిల్, అక్రమ్, మొగిలి నవీన్, అజార్, రాపర్తి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో క్లీన్ ఇండియా కార్యక్రమం

కొడిమ్యాల ప్రభాతవార్త:



కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో క్లీన్ ఇండియా కార్యక్రమంను ప్రిన్సిపాల్ ఎం. సంజీవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పర్యావరణ పరిరక్షణ గురించి అవగాహన కల్పించడంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ముందుండాలని సూచించారు. తరువాత ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బస్టాండ్ ఆవరణలోని ప్లాస్టిక్ వ్యర్థపదార్థాలను, పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరచినారు. షాపు యజమానులకు ప్లాస్టిక్ వ్యర్థాలవల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా॥ పి. తిరుపతి, అధ్యాపకులు ఇందుర, బాలకృష్ణరెడ్డి, నర్సయ్య, జయపాల్‌రెడ్డి, సుమన్, ప్రభాకర్, భాస్కర్, అనిల్‌కుమార్, జయశీల, ప్రవీన్, బాలాజీసింగ్, ఆఫీస్ సిబ్బంది రవీందర్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ముందు బివైఎం రాష్ట్ర అధ్యక్షుడిపై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### -ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి నేరేళ్ళ శ్రీధర్

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



వేములవాడ పోలీస్‌స్టేషన్ ముందు బివైఎం రాష్ట్ర అధ్యక్షుడు దయ్యా రఘువీర్‌పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి నేరేళ్ళ శ్రీధర్ ప్రభుత్వంను డిమాండ్ చేశారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మెట్‌పల్లి ప్రాంతానికి చెందిన వ్యక్తి కేసు నమోదు చేయడం పట్ల పోలీస్ స్టేషన్‌లో అధికారులతో మాట్లాడి వస్తుండగా దయ్యా రఘువీర్‌పై దాడి చేయడం చాలా దారుణమని దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీస్‌లు, అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు.

## అంతర్జాతీయ యోగా పోటికి స్వరూపిని ఎంపిక

### - అభినందించిన ప్రిన్సిపల్ జావిద్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని టిఎస్ మోడల్ స్కూల్‌లో సిఈసి మొదటి సంవత్సరం చదువుతున్న బసంత నగర్ గ్రామానికి చెందిన జి. స్వరూపిని 2023, 2024 సంవత్స రానికి గాను అండర్ - 14, 16 సంవత్స రాల వయసు గల వారికి ఇటీవల ఒరిస్సాలో జరిగిన జాతీయ యోగ పోటీలు నిర్వహించగా జి. స్వరూపిని అంతర్జాతీయ యోగా పోటీలకు సెలెక్ట్ కావడంతో మోడల్ స్కూల్ యోగాలో జాతీయ స్థాయిలో పేరు తేవడంతో హర్షం వ్యక్తం చేసి ప్రిన్సిపల్ ఎండి. జావిద్ ఉపాధ్యాయ బృందం స్వరూపిణిని అభినందించారు.

## పట్టణంలో పలు అభివృద్ధి పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ కేంద్రంలోని మోతె చెరువు వద్ద ఓపెన్ జిమ్,సిసి రోడ్డ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి అభివృద్ధి పనులను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.చైర్‌పర్సన్ మాట్లాడుతూ మోతె చెరువు బతుకమ్మ ఘాట్ వద్ద రూ.12.00 లక్షల రూపాయలతో ఓపెన్ జిమ్ పనులు చెరువుల అభివృద్ధి కోసం మూడు కోట్ల రూపాయలతో కండ్లపల్లి చింతకుంట మోతె చెరువుల కోసం ప్రభుత్వం నిధులు సమకూర్చినట్టు తెలిపారు.మోతె చింతకుంట ఎస్‌కెఎన్‌ఆర్ వద్ద ఓపెన్ జిమ్‌లతో పాటు స్టేడియంలో మహిళల కోసం మహిళ జిమ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.జంబి గద్దె వద్ద డ్రైనేజి నిర్మాణ పనులు వేగవంతం చేసి త్వరలోనే పనులు పూర్తి చెయ్యాలని అధికారులను,కాంట్రాక్టర్లును ఆదేశించారు.వీరితో పాటు కౌన్సిలర్ క్యాదాసు నవీన్,మున్సిపల్ డివై ఈఈ రాజేశ్వర్,ఎఈ అనిల్,వర్క్ ఇన్స్పెక్టర్లు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ పార్టీలోకి కాంగ్రెస్ నాయకుల చేరిక

### కండువా కప్పి ఆహ్వానించిన జగిత్యాల ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కుసుకుంట్ల ప్రభాకర్ సతీమణి అరుణ సమక్షంలో చౌటుప్పల్ మున్సిపల్ 10వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గంజిదాసు,వారి అనుచరులు బుధవారం కాంగ్రెస్ పార్టీ నుండి టీఆర్ఎస్ పార్టీలో చేరగా,వారిని పార్టీ కండువా కప్పి టీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.

## జాబితాపూర్ పాఠశాలకు వంట పాత్రల వితరణ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జాబితాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కావలసిన రూ.12 వేల విలువగల వంట పాత్రలు గ్రామ సర్పంచ్ అంకం మమత-సతీష్ అందించారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి చిత్తారి స్వప్న-శ్రీనివాస్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మినరసింహారావు, మల్లారెడ్డిలు, ఉపాధ్యాయులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాఠశాలకొక పారిశుద్ధ్య కార్మికున్ని నియమించాలి

### ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ శంకర్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ప్రతి పాఠశాలకు ఒక పారిశుద్ధ్య కార్మికున్ని వెంటనే నియమించాలని ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం సారంగాపూర్ మండలంలోని పలు ప్రాథమిక,ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయుల ఎస్టీయు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం శంకర్ మాట్లాడుతూ ప్రతి ఇతర కార్యాలయాలకు ఒక అటెండర్ను,ఒక పారిశుద్ధ్య కార్మికున్ని నియమిస్తున్న ప్రభుత్వం కేవలం పాఠశాలలకు మాత్రం నియమించకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే ఉపాధ్యాయ పదోన్నతులు,బదిలీలు చేపట్టాలని కోరారు.ఉపాధ్యాయులను తీవ్ర మానసిక క్షోభకు గురి చేస్తున్న 317 జీవో అప్పీల్లను వెంటనే పరిష్కరించి తగు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీధర్,మండల శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు నరేష్,బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 8 సంవత్సరాల బాబుకి ప్రాణదానం చేసిన జగిత్యాల జిల్లా జైలర్ మొగిలేష్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



మాత-శిశు హాస్పిటల్‌లో సుబాన్ అనే 8 సంవత్సరాల పేషెంట్‌కు ఓ-పాసిటివ్ ప్లేట్‌లేట్స్ అత్యవసరం అని డాక్టర్లు సూచించారు.ఈ విషయం తెలిసిన వెంటనే భారతి బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్ మహ్మద్ బాబుజాన్ బాయ్ దృష్టికి తీసుకురాగా జగిత్యాల జిల్లా జైలర్ ఇప్పటికి చాలా సార్లు అత్యవసర సమయంలో రక్తదానం చేసిన జగిత్యాల జిల్లా జైలర్ మొగిలేష్‌ని ఓ-పాసిటివ్ ప్లేట్‌లేట్స్ డొనేషన్ చేయమని అడగ్గానే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి టెస్ట్ చేసుకొని మొదటిసారిగా ప్లేట్‌లేట్స్ దానం చేసి ప్రాణదాతగా నిలిచారు.ఒక నిండు ప్రాణంను కాపాడిన మొగిలేష్‌ను తన మిత్రబృందంతో పాటు సామాజిక సేవకులు మహ్మద్ బాబుజాన్ బాయ్,అబ్దుల్ రషీద్,అమీర్‌బాయ్ మాన్సూర్ బాయ్,చింత సుధీర్,ముస్తాక్ అహ్మద్ మున్ను ఉదయ్ నేతలు అభినందించారు.

మెటుపల్లి వార్త

# తడిపొడి చెత్తపై మున్సిపల్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

<u>మెట్‌పల్లి - ప్రభాతవార్త :</u>

తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు పట్టణంలోని 15,25 వార్డులలో తడి, పొడి చెత్తను వేర్వేరుగా చేసి చెత్త సేకరణ ఆటోలో వేయాలని బుధవారం మున్సిపల్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమీషనర్ సమ్మయ్య మాట్లాడుతూ మెట్‌ఫల్లి పురపాలక సంఘం, పట్టణ ప్రజలు సహకరించి ఉత్తమ మున్సిపాలిటిగా పేరు తెచ్చేలా పట్టణ ప్రజలు, మహిళలు, పారిశుద్ధ్య కార్మికులు సహకరించాలని, తడిపొడి చెత్త సేకరణలో తప్పకుండా ఆకుపచ్చ డబ్బాలో తడిచెత్తను, నీలం రంగు డబ్బాలో పొడి చెత్తను వేసి పరిశుభ్రమైన



ఆరోగ్యవంతమైన మున్సిపాలిటిగా పేరు తేవడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటి వాతావరణ పరిస్థితులు డెంగ్యూ, ఇతరత్రా విష జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో ఎక్కడపడితే అక్కడ చెత్త వేయవద్దని మున్సిపల్ సిబ్బంది సాయంతో వార్డులో వచ్చే ఆటో తడిచెత్త, పొడి చెత్తను వేర్వేరుగా చేసి ఇవ్వాలన్నారు. అనంతరం వార్డు ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు. వార్డులో ప్రతి ఇంటిలో ప్రతి ఒక్కరూ తడి పొడి చెత్తను వేర్వేరు చేసి మున్సిపల్ ఆటో కార్మికులకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి ఉమారాణి, కౌన్సిలర్‌లు పిప్పెర లత రాజేష్, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటరీ ఆధ్వర్యంలో క్లీన్ ఇండియా ప్రోగ్రాం

<u>సుల్తానాబాద్, ప్రభాతవార్త:</u>



దేశవ్యాప్త ఎన్ఎస్ఎస్ క్లీన్ ఇండియా ప్రోగ్రాంలో భాగంగా స్థానికంగా సుల్తానాబాద్ లోని తహసీల్దార్ ఆఫీస్ ఆవరణలో శ్రీవాణి డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్‌వాలంటీర్లు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తహసీల్దార్ యాకన్న మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు సమాజ సేవా దృక్పథం పెంపొందించుకోవాలని, ఎన్ఎస్ఎస్ వల్ల విద్యార్థి లో సామాజిక బాధ్యత పెరుగుతుందన్నారు. కార్యాలయంలోని ఆవరణలో ఉన్న చెత్త చెదారం ఎరవేసి పిచ్చి మొక్కలను తీసివేసి మున్సిపల్ వాహనంలో వేశారు. ఈ కార్యక్రమంలో రెస్పాండెంట్ రేకులపల్లి శశాంక, ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్, అడిచర్ల శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ఇంచార్జ్ శ్రావణ్, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మరణించిన వ్యక్తి కుటుంబాన్ని పరామార్శించి ఎమ్మెల్యే

<u>ప్రభాతవార్త,గంగాధర.</u>

గంగాధర మండలం బూర్గుపల్లి గ్రామం నివాసి లంక నారాయణ ఇటీవల



అనారోగ్యంతో మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులను చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ బుధవారం పరామార్శించారు. కుటుంబానికి అండగా ఉంటానని బరోసా కల్పించారు. ప్రగాఢా సానుబూతి తెలిపారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ సాగిమహిపాల్‌రావు,సింగిల్ విండో చైర్మన్ దూలం బాలగౌడ్,నాయకులు ఆకుల మధుసూధన్,దూలం శంకర్‌గౌడ్,గడ్డం స్వామి,గడ్డం నర్సయ్య,ఆడెపు మహేష్,హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసిసి అధ్యక్షుడిగా మల్లిఖార్జున్ గెలుపొందడం హర్షణీయం

<u>మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :</u>



ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడిగా మల్లిఖార్జున్ ఖార్గే గెలుపొందడం హర్షణీయమని మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా, మెట్‌పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేంధర్ రెడ్డిలు తెలిపారు. బుధవారం వారుస్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పనిచేసే ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తకు సముచిత స్థానం లభిస్తుందని తెలిపారు. మల్లిఖార్జున్ కాంగ్రెస్ బలోపేతానికి ఎంతో కృషి చేశారాని గుర్తు చేశారు. ఇప్పుడు ఆయన సారథ్యంలో కాంగ్రెస్ మరింత బలోపేతం కానుందన్నారు. ప్రతి ఒక్కరిని కలుపుకుని ముందుకు సాగే మల్లిఖార్జున్‌తో కలిసి పనిచేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ఆధికారంలోకి వచ్చి ప్రజా సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు.

## భారత్ జోడోయాత్ర పబ్లిసిటి కమిటి సభ్యుడిగా సుజిత్‌రావు

<u>మెట్‌పల్లి - ప్రభాతవార్త :</u>



రాహుల్‌గాంధీ భారత్ జోడోయాత్ర కమిటిల నియమకంలో భాగంగా తెలంగాణ పబ్లిసిటి కమిటి సభ్యుడిగా టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు బుధవారం నియమకమయ్యారు. ఈ మేరకు ఇంచార్జి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్ నియమక ఉత్తర్వులను జారీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఆక్టోబర్ 23నుండి భారత్‌జోడోయాత్ర ప్రారంభం కానుండగా నవంబర్ 7తో ముగియనుంది.ఈ సందర్భంగా నూతనంగా నియమకమైన సుజిత్‌రావు మాట్లాడుతూ తనను నియమించిన టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్‌కి, రుత్తనారాయణ టిపిసిసి ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## తక్షణమే షుగర్ ఫ్యాక్టరీ తెరిపించాలి

### -సుప్రీంకోర్టు న్యాయవాది కొమొరెడ్డి కరంచంద్

<u>మల్లాపూర్ - ప్రభాతవార్త :</u>



మూతపడిన షుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వం వెంటనే తెరిపించేలా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు న్యాయవాది కొమొరెడ్డి కరంచంద్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొన్ని సం.ల నుండి మూతపడ్డ ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలని రాబోయే రోజుల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలే ప్రభుత్వానికి తగిన గుణపాఠ: చెబుతారాని ఫ్యాక్టరీ తెరిచే వరకు రైతు సంఘాలను ఏకం చేసి న్యాయపోరాటం చేస్తామన్నారు. 2014ఎన్నికల్లో సిఎం కెసిఆర్ కూతురు కల్వకుంట్ల కవిత ప్రభుత్వం ఏర్పడ్డాక వంద రోజుల్లో ఫ్యాక్టరీని పునరుద్దరిస్తామని వాగ్దానం చేశాంతతతాని గుర్తుకు చేశారు. తక్షణమే మల్లాపూర్ మండల కేంద్రంకు నిధులు మంజూరు చేసి రోడ్డు సుందరీకరణ పనులు, డివైడర్ పనులు మొదలు పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు హరీష్, రఫీ, శశి, రాజ్‌కుమార్, వినయ్, సందీప్, నరేష్, తదితరులుత పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం

<u>చొప్పదండి ప్రభాతవార్త:</u>

పురపాలక సంఘం పరిధిలోని 4,6,7,8 మరియు 9వ వార్డులలో చైర్‌పర్సన్ గుర్రం నీరజ, మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్ అద్యక్షతన వార్డు కౌన్సిలర్లు చేపూరి హేమ, రాజన్నల ప్రణీత, కొత్తూరి మహేష్ ల ఆద్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చైర్‌పర్సన్ కౌన్సిలర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తడి చెత్తను, పొడిచెత్తను వేరుగా చేసి బహిరంగ ప్రదేశాల్లో పడవేయకుండా మున్సిపల్ సిబ్బంది చెత్త వాహనానికి అందించాలని తెలిపారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో మల మూత్ర విసర్జన చేయకుండా వ్యక్తిగత మరుగుదొడ్లనువినియోగించుకోవాలని అన్నారు. ఇంటి పరిసర ప్రాంతాలలో నీటి నిల్వలు ఉండకుండా దోమలు నిల్వ ఉండకుండా ప్రతి ఒక్కరూ పరిశుభ్రత వ్యక్తిగత బాద్యతగా బావించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు పుష్ప, లక్ష్మణ్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ శివాణి, టిఎల్‌ఆర్‌పి, ఆర్‌పిలు మున్సిపల్ సిబ్బంది వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఐఎంఎ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.గంగాసాగర్‌కి ఘన సన్మానం

<u>మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :</u>



ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన పట్టణానికి చెందిన పిల్లల డాక్టర్ గంగాసాగర్‌ను మెట్‌పల్లి మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ గాజంగి సుదర్శన్, సభ్యులు బండారి విజయ్ కృష్ణ, చిలివేరి శ్రీనివాస్, సాగర్ సామర్ల గోవర్ధన్, దొంతుల లక్ష్మన్, గాజంగి రామకృష్ణ, జోగ రఘురాం, మామిడి శ్రీనివాస్, మురికి దయాకర్, దొంతుల శ్రీనివాస్, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

**పలువురి సన్మానం....**

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన పట్టణానికి చెందిన వెంకటేశ్వర పిల్లల హాస్పిటల్ డాక్టర్ గంగాసాగర్‌ను, సెక్యూరిటిగా ఎన్నికైన అన్నమయ్య హాస్పిటల్ డా.వెంకట్‌రెడ్డిని బుధవారం మర్యాదపూర్వకంగా బుధవారం ఆర్ఎంపి డా.శ్యామ్‌సురేష్, వినోద్, కిషోర్, రాకేష్, రాజులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## మనుగోడులో టిఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

<u>మెట్‌పల్లి - ప్రభాతవార్త :</u>



మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్‌రావు ఆదేశాల మేరకు నియోజక వర్గంలోని పుట్టపాక గ్రామంలో మెట్‌పల్లి టిఆర్ఎస శ్రేణులు బుధవారం ఇంటింటికి వెళ్ళి టిఆర్ఎస్‌కు ఓటు వేయాలని బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుట్టపాక గ్రామ 5వవార్డు ఇంచార్జి మార్గం గంగాధర్, జోకు శ్రీకాంత్, జోకు చిరంజీవి, కర్నాటి కిరణ్, నోముల లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## చిట్టాపూర్‌లో క్షయ నిర్ధారణ శిబిరం

<u>మల్లాపూర్ - ప్రభాతవార్త :</u>

మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో క్షయ నిర్ధారణ శిబిరం బుధవారం నిర్వహించారు. ఇట్టి శిబిరంలో టిబి గురించి అవగాహన కల్పించి క్షయ లక్షణాలు ఉన్న వారి నుండి 20 తెమడ నమునాలను సేకరించి మెట్‌పల్లి ఆసుపత్రిలోని ట్రూ నాట్ మిషన్‌కి పంపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాయబు, మల్లాపూర్ మెడికల్ ఆఫిసర్ డా.రాకేష, జిల్లా టిబి కో ఆర్డినేటర్ హరీష్, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, టిబి సూపర్‌వైజర్ ఆంజనేయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుని హఠాన్మరణం

<u>ముత్తారం, ప్రభాతవార్త.</u>

ముత్తారం మండలంలోని పోతారం గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు చింతల సదానందం (45) బుధవారం హఠాన్మరణం చెందారు. గ్రామంలోనే గృహ నిర్వాణం చేస్తున్న క్రమంలో ఛాతి భాగంలో ఒక్కసారిగా నొప్పి రావడంతో హుటాహుటిన పెద్దపల్లి ఆసుపత్రికి తరలించేందుకు క్రమంలో మార్గం మధ్యలో మృతి చెందాడని గ్రామస్థులు తెలిపారు. మృతుడు సదానందంకు భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు.

## గీత కార్మికుడికి ఆర్థిక సాయం

రామడుగు ప్రభాతవార్త:



మండలంలోని రంగసాయిపల్లి గ్రామానికి చెందిన గుర్రం ధర్మయ్య కొద్ది రోజుల క్రితం కల్లు గీసే క్రమంలో ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుంచి పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ నేపథ్యంలో తాడి కార్పొరేషన్ నుండి మంజూరైన 15000 రూపాయల విలువ గల చెక్కును బుధవారం జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి రాజమనోహర్ ఆద్వర్యంలో తాడి కార్పొరేషన్ అధికారులు గుర్రం ధర్మయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా తనకు చెక్కు మంజూరు కొరకు కృషి చేసిన సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం జిల్లా, మండల నాయకులకు అధికారులకు గుర్రం ధర్మయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడి కార్పొరేషన్ జూనియర్ అసిస్టెంట్‌లు యూనిస్, శ్రీకాంత్, సర్వాయిపాపన్న గౌడ్ సంక్షేమ సంఘం మండల అద్యక్షులు అనుపురం శంకర్ గౌడ్, యూత్ విభాగం అద్యక్షులు అనుపురం పర్శరామ్ గౌడ్, గుర్రం రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల స్వీట్ల పంపిణి

రామడుగు ప్రభాతవార్త:



అలిండియా కాంగ్రెస్ కమిటి అద్యక్షునిగా సీనియర్ కాంగ్రెస్‌నాయకులు మాజీ కేంద్ర మంత్రి మల్లికార్జున ఖర్గే ఎన్నికైన సందర్భంగా మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగి శేఖర్ ఆద్వర్యంలో స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా నాగిశేఖర్ మాట్లాడుతూ పార్టీలో ఉన్నత విద్యావంతుడు, మేదావి దళితునికి అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మల్లికార్జున ఖర్గేకు అవకాశం ఇవ్వడం వల్ల రానున్న రోజుల్లో పార్టీకి నూతన ఉత్తేజాన్ని కలిగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు రెనికుంట బాపురాజు, నాగరాజు, కొత్త అజయ్, హన్మంతరెడ్డి, సంతోష్, ములుగురి శేఖర్, మడ్డి ఆంజనేయులు, మల్లేశం, మడ్డి రాము, లక్ష్మణ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున ఖర్గేకు అభినందనలు తెలిపిన కాంగ్రెస్ రామగుండం ఇన్‌ఛార్జి మక్కాన్‌సింగ్

గోదావరిఖని, ప్రభాతవార్త.



జాతీయ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, రాజ్యసభ ఎంపీ మల్లికార్జున ఖర్గేకు రామగుండం కాంగ్రెస్ పక్షాన నియోజక వర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అభినందనలు తెలిపారు. ఇటీవల కాంగ్రెస్ అధ్యక్ష పదవీకి సీక్రెట్ బ్యాలెట్ ద్వారా ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ముఖ్య ప్రతినిధులు పాల్గొని తమ ఓటును వేశారు. కాగా ఈ ఎన్నికల్లో జాతీయ కాంగ్రెస్ అధ్యక్షునిగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, రాజ్యసభ ఎంపీ మల్లికార్జున ఖర్గేకు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రామగుండం ప్రజల, కాంగ్రెస్ పక్షనా మక్కాన్‌సింగ్‌కు ఆయనకు అభినందనలు తెలిపారు.

## టిపిసిసి డేలిగేట్‌గా కార్మిక నేత జనక్ ప్రసాద్

గోదావరిఖని, ప్రభాతవార్త.

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) డేలిగేట్‌గా కార్మిక నాయకులు, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ ఎన్నికయ్యారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంలోనే కాకుండా ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాడుతున్న ఆయన సేవలతో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) డేలిగేట్‌గా జనక్ ప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) డేలిగేట్‌గా ఎన్నికైన బి.జనక్ ప్రసాద్‌కు పలువురు కాంగ్రెస్, ఐఎన్‌టియుసి నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

## అఖిల భారత కాంగ్రెస్ కమిటి అద్యక్షుడిగా మల్లికార్జున్ ఖర్గే

### - చొప్పదండిలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

చొప్పదండి ప్రభాతవార్త:



అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అద్యక్షుడిగా మల్లికార్జున్ ఖర్గే బారీ మేజార్టీతో విజయం సాధించిన నేపథ్యంలోపట్టణంలోని ఎన్‌టిఆర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆద్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి విజయోత్సవ సూచికగా టపాసులు కాల్చి అనంతరం మిఠాయిలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ 24 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీప్రజాస్వామ్య పద్దతిలో ఒక దళిత నాయకుడికి అవకాశం కల్పించడం ద్వారా దళితుల పట్ల కాంగ్రెస్ అనుకూల వైఖరిని సూచిస్తుందని అన్నారు. ఖర్గే లాంటి సీనియర్ నాయకుల అనుభవం పార్టీకి ఎంతో ఉపయోకరంగా ఉంటుందని వారి నాయకత్వంలో రాబోవు రోజుల్లో దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ పునర్వైభవం దిశగా అడుగులు వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీమార్కెట్ కమిటి చైర్మెన్ పురం రాజేశం, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, నాయకులు మునిగాల రాజేందర్, మావురం రాములు, కొత్తూరి మహేష్, సంబోజి సునిల్, కనుమల్ల రాజశేఖర్, జాడి రాజు, బండారి రాజేష్, బండారి అకిల్, బండారి వినోద్ కుమార్, బండారి ఆంజనేయులు, పెద్ది శ్రీనివాస్, పెద్ది రాయుడు, గుండేటి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కేసీఆర్ చిత్రపటానికి టిఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో సిఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి రేణుకా దేవితో పాటు పలువురు నాయకులు మాట్లాడుతూ.... సిఎం కేసీఆర్ మరోసారి తన మాట నిలుపుకున్నారని, ఆగస్టు 29 న పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఇచ్చిన హామీని నెరవేర్చాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాకు తాజాగా 30.60 కోట్లు విడుదల చేశారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ కాగా, మండల ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలోని 266 గ్రామ పంచాయితీలతో పాటు రామగుండం కార్పొరేషన్, మంథని, పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని జడ్‌పి చైర్మన్ పుట్ట మధుకర్, పెద్దపల్లి అభివృద్ధి ప్రదాత దాసరి మనోహర్ రెడ్డి సిఎం కేసీఆర్‌కు వినతి పత్రం అందజేశారు. ఇందులో ఓదెల మండలంలోని ప్రతి గ్రామపంచాయితీకి 10 లక్షల చొప్పున కేటాయించారని సిఎం కేసీఆర్‌కు అభివృద్ధిపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం ఇదే అని, అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల చేసి సిఎం కేసీఆర్ సహకరించిన మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు, ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి మండల ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రేణుకాదేవి, పార్టీ మండల అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, రైతు బంధు అధ్యక్షులు కావేటి రాజు, యూత్ అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, సర్పంచులు కర్క మల్లారెడ్డి, తిప్పారపు చిరంజీవి, పల్లె ఓదెలు, కొమురయ్య, అంబాల సంధ్యారాణి శ్రీనివాస్, పిట్టల సరిత రవికుమార్, కళ్ళపల్లి సరిత రవికుమార్, ఎంపిటిసిలు లక్ష్మి చిన్న స్వామి, పద్మావతి, ఇంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ తీర్థాల కుమారస్వామి, నాయకులు బోడకుంట నరేష్, పోలోజు రమేష్, బండారి ఐలయ్య, మడ్డి శ్రీనివాస్, గాజుల గణపతి, హనుమంత రావు, పోశెట్టి కుమార్, రాజేశం, సదానందం, లక్ష్మణ్, శ్రీనివాస్, లింగమూర్తి, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డలకు సర్కార్ కానుక కళ్యాణ లక్ష్మి

### - అభివృద్ధి సంక్షేమమే ముఖ్యమంత్రి కేసిఆర్ ధ్యేయం

### - ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి ప్రబాతవార్త:



ఆడబిడ్డలకు సర్కార్ కానుకగా కళ్యాణ లక్ష్మిని అందజేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నారని చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు ఈ మేరకు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల పరిధిలోని 63 మంది లబ్దిదారులకు 6707308 రూపాయల విలువ గల కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేసి మాట్లాడారు. మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ దుంపల మోహన్ నర్సమ్మ కూతురు పెళ్లి జరుగగా వారి ఇంటికి వెళ్లి స్వయంగా చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ పని చేస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపేందుకు ఈ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. కళ్యాణలక్ష్మి షాదిముబారక్ పథకం ఆడబిడ్డలకు ఒక భరోసాగా ఉందని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఆడబిడ్డలకు ఆర్థిక భరోసా ఇవ్వలేదని అన్నారు. భారతదేశంలో ఆడబిడ్డల పెళ్లిళ్ల కొరకు ఆర్థిక భరోసా ఇచ్చేందుకు కళ్యాణలక్ష్మి షాదిముబారక్ పథకాన్ని అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఏకైక ప్రభుత్వం అని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ మేనిఫెస్టోల లేకున్న కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ రాష్ట్రంలో అమలు చేయడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్ష నూటపదహారు రూపాయలుఇవ్వడం అనేది చాలా సంతోషించదగ్గ విషయమన్నారు. ఈడబ్బులను రాష్ట్ర ప్రభుత్వమే అందజేస్తుందని అన్నారు. మహిళల రక్షణ కోసం షీటీంలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఆగస్టు 29న పెద్దపల్లి జిల్లా నూతన కలెక్టరేట్ భవనం టిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంబించినానంతరం బహిరంగ సభలో ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీకి అభివృద్ధి కోసం పదిలక్షలు ఇస్తున్నట్లు ప్రకటించిన హామీని నిలబెట్టుకొని ప్రతి గ్రామ పంచాయతీకి పదిలక్షలు ఇస్తున్నట్లు జీవో జారీ చేయడంతో బుధవారం ఎలిగేడు ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్‌రావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బూర్ల సింధుజ, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మాడ కొండల్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు తంగేళ్ల కుమార్, సిద్ధి సంపత్, వీరేశంలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మృతుల అంత్యక్రియల్లో పాల్గొన్న ఎంపీపీ స్రవంతి, సర్పంచ్ కె.వెంకటేశ్వరావు

ఎలిగేడు,ప్రభాతవార్త :

విద్యుత్ షాక్‌తో మంగళవారం ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన అమరగొండ ఓదెలు, రజితల మృతదేహాలు పోస్టుమార్టం అనంతరం బుధవారం సుల్తాన్‌పూర్‌కు రావడంతో అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియల్లో ఎలిగేడు ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్‌రావు, సర్పంచి కె.వెంకటేశ్వరావు పాల్గొన్నారు. మృతుల కూతుళ్లు కృష్ణవేణి, సంజనలు నాన్న అమ్మ మమ్ముల్ని అనాథలను చేసి వెళ్లిపోయారు. మేము ఎలా బ్రతకాలని ఏడవటంతో వాళ్లను ఓదార్చడం ఎవరి తరం కాలేదు. వాళ్ల రోధనలతో గ్రామస్థులు కంటతడి పెట్టారు. ఇద్దరు పిల్లలు తల్లిదండ్రులను కోల్పోయి అనాథలు కావడంతో ప్రభుత్వం వారిని ఆదుకొని ఉన్నత చదువులు చదివించాలని గ్రామస్థులు కోరారు.

# రైతు పక్షపాతి సిఎం కేసీఆర్

**- ఆరు నెలల లోపు మార్కెట్ భవన నిర్మాణం పూర్తి చేస్తాం**

**- నూతన మార్కెట్ భవన నిర్మాణ శంఖుస్థాపనలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**

**జమ్మికుంట, ప్రభాత వార్త:** తెలంగాణ సిఎం కేసీఆర్ రైతు పక్షపాతి అని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. జమ్మికుంట పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ నూతన భవన నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. జమ్మికుంట పాత వ్యవసాయ మార్కెట్ శిథిలావస్థకు చేరుకోగా 65 లక్షల రూపాయల మార్కెట్ నిధులతో నూతన భవన నిర్మాణం కొరకు నిధులు మంజూరు కాగా బుధవారం ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, జడ్పి చైర్పర్సన్ కనుమల్ల విజయతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, కరీంనగర్ జడ్పి చైర్పర్సన్ కనుమల్ల విజయ గణపతి, ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, కరీంనగర్ కెడిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిళి రమేష్, జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరాంశ్యాం హాజరైన్నారు. ఈ సందర్భంగా జమ్మికుంట మార్కెట్ కమిటి చైర్మన్ వాల బాలకిషన్ రావు మాట్లాడుతూ.... సుమారు 65 సంవత్సరాల క్రితం నిర్మించిన పాత వ్యవసాయ మార్కెట్ భవనం శిథిలావస్థకు చేరుకుందని, నూతన భవన నిర్మాణానికి మార్కెట్ నిధుల నుండి 65 లక్షలు మంజూరు కాగా బుధవారం ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి భూమి పూజ చేయడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. తెలంగాణకే తలమానికమైన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో రైతులకు అన్ని విధాల సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తూ జిల్లాలోని అతి పెద్ద మార్కెట్‌గా



పేరుపొందిందని ఆయన అన్నారు. అనంతరం ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి అని రైతుల సంక్షేమం కోసం సిఎం కేసీఆర్ రైతు బంధు, పంట నష్టపోయిన రైతులకు పంట భీమా అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారు. నూతన భవన నిర్మాణ పనులు ఆరు నెలల లోపు పూర్తి చేస్తామని ఆయన ఈ సందర్భంగా అన్నారు. బుధవారంతో ముగిసిన జమ్మికుంట మార్కెట్ కమిటి పాలకవర్గాన్ని ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇన్ని రోజులు మార్కెట్ అభివృద్ధి కొరకు వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ టంగుటూరి రాజ్‌కుమార్, మార్కెట్ కార్యదర్శి రెడ్డి నాయక్, జమ్మికుంట మాజీ మార్కెట్ కమిటి చైర్మన్లు తుమ్మేటి సమ్మిరెడ్డి, పొనగంటి మల్లయ్య, పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, కౌన్సిలర్లు దెయ్యాల శ్రీనివాస్, పాతకాల రమేష్, మద్ది లావణ్య సంపత్, కుతాటి రాజయ్య, టిఆర్ఎస్ పార్టీ నాయకులు దేశిని కోటి, అంబాల ప్రభాకర్, ఎంపిటిసిలు పోడేటి రామస్వామి, ఎక్కటి సంజీవ రెడ్డి, మొలుగూరి మొగిళి, మైస మహేందర్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ కళాశాల స్థలాన్ని కబ్జా చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి



**హుజూరాబాద్, ప్రభాతవార్త:** హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని కొంత మంది వ్యక్తులు కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద కబ్జాకు గురవుతున్నా స్థలాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ... జూనియర్ కళాశాల మైదానానికి సంబంధించిన సర్వే నెంబర్ 125లో గల ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తూ రాత్రి సమయంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని వారు ఆరోపించారు. ఈ స్థలానికి సంబంధించి తప్పుడు పత్రాలను సృష్టించి ఈ స్థలంలో దౌర్జన్యంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని అన్నారు. ఈ విషయాన్ని విద్యార్థి సంఘాల దృష్టికి రాగా అఖిల పక్ష విద్యార్థి సంఘ నాయకులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఇట్టి నిర్మాణాలను కూల్చివేసి పనులను నిలిపివేసారని వారు తెలిపారు. ఇట్టి నిర్మాణాలు పునరావృత్తం అయితే విద్యార్థి సంఘాల అధ్వర్యంలో అందోళన నిర్వహించి ప్రభుత్వ కళాశాల మైదానాన్ని కాపాడుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టేకుల శ్రావణ్, కొలుగూరి సూర్యకిరణ్, లంకదాసరి కళ్యాణ్, మొలుగూరి హరికృష్ణ, రామారపు వెంకటేశ్, కేశబోయిన రాము, చల్లూరి విష్ణువర్ధన్, నీర్ల అరవింద్, రమేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడ బిడ్డలకు సర్కార్ కానుక కళ్యాణలక్ష్మి

**- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్**

**కొడిమ్యాల ప్రభాత వార్త:** కొడిమ్యాల మండలానికి చెందిన వివిధ గ్రామాల 32 మంది లబ్దిదారులకు 3203712/ రూపాయల విలువ గల కళ్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ బుధవారం రోజున అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ మాట్లాడుతూ అన్ని వర్గాల అబివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ పని చేస్తున్నారని ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ అన్నారు. 2014 ముందు ఆడపిల్లల పెళ్ళి చేయాలంటే పేదవాల్లు అప్పు చేసి పెళ్ళి చేసేవారని టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ ఆడబిడ్డలకు మేనమామగా మారి 1 లక్ష నూటపదహారు రూపాయలను పేద పేదప్రజలకు చెక్కుల రూపంలో నేరుగా ఇస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపేందుకు ఈ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీముబాక్ పథకం ఆడ బిడ్డలకు ఒక భరోసాగా ఉందని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఆడ బిడ్డలకు ఆర్థిక భరొసా ఇవ్వలేదని అన్నారు. భారతదేశంలో ఆడబిడ్డలకు పెళ్ళిళ్ల కొరకు ఆర్థిక భరోసా ఇచ్చేందుకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాన్ని అమలు చేస్తున్న ఏకైక రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ అని అన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు నిరుపేదలకు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని కరోనాలాంటి సంక్షోభంలో కూడా ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమానికే పెద్ద పీట వేశారని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ అన్నారు. సబ్బండ వర్ణాల సంక్షేమమే ధ్యేయంగా తెరాస. ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అధినాయకత్వంలో పురపాలక మంత్రి కెటిఆర్ మార్గ నిర్దేశకత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో దూసుకు పొతోందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక పథకాలతో పేదలను అక్కున చేర్చుకున్న ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వం ఒక్కటే అన్నారు. ప్రజలకు కావలసిన సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపుతోందని పేర్కొన్నారు.



రాబోయె రోజుల్లో ఇంకా మరెన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ఆదర్శ నియోజక వర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ గారి మానస పుత్రిక ఐన కళ్యాణలక్ష్మి పథకం ఆడ పిల్లలకు ఓ వరం లాంటిదని అన్నారు. ఈ డబ్బులను రాష్ట్ర ప్రభుత్వమే అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ స్వర్ణ, మండల పరిషత్ అధ్యక్షురాలు మేన్నేని స్వర్ణలత, రాజనర్సింగరావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు, వైస్ ఎంపిపి పర్లపల్లి ప్రసాద్, పిఏసిఎస్ చైర్మన్ లు మేనేని రాజనర్సింగరావు, పోలు రాజేందర్, తెరాస మండల అధ్యక్షులు పులి వెంకటేశ్‌గౌడ్, ఆర్‌బిఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేశం, ఎంపిటిసి ల ఫోరం అధ్యక్షులు ఊట్కూరి మల్లారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి లు, నాయకులు గంగుల మల్లేష్‌యాదవ్, నేరెల్ల మహేష్, రొడ్డ శరత్, బొడ్డు రమేష్, తైదల లక్ష్మన్, కొత్తూరి స్వామి, కొలాపురం రమేష్, శుఖూర్, భాస్కర్, చెల్ల శీను, పర్లపెల్లి ప్రభుదాస్, మల్యాల నరేష్, అబ్రహం, బండపల్లి అంజన్ కుమార్, గుండు రాజ్‌కుమార్, అజయ్‌రెడ్డి, శంకర్ నాయక్, లింగంపల్లి నరేందర్, అంజి, వినోద్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడులో టిఆర్ఎస్ గెలుపు ఖాయం: ఎమ్మెల్యే రసమయి



**తిమ్మాపూర్, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపు ఖాయమని మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం చండూర్ మండలంలోని ధోనీనిపాముల, తిమ్మరెడ్డిగూడెం, జోగిగూడెం గ్రామాల్లో ఎమ్మెల్యే ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రేస్, బీజేపీ ఎన్ని జిమిక్కులు చేసిన టీఆర్ఎస్ విజయ్యాన్ని ఎవరు ఆపలేరన్నారు.

# ఏకగ్రీవంగా ఎన్నికైన తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘ కార్యవర్గం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సెంట్రల్ అసోసియోషన్ (కేంద్ర సంఘం) అనుబంధ జిల్లా సంఘం జగిత్యాల ఎన్నికల కాలపరిమితి ముగిసినందున,సంఘ నిబంధన మేరకు బుధవారం జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యవర్గాన్ని తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం అధ్యక్షులు జి.జ్ఞానేశ్వర్ నూతన కార్యవర్గం ఎన్నికల ప్రొసిడింగ్‌ను జారీ చేశారు.ఇట్టి కార్యక్రమానికి కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి ఖాదర్‌బీన్ హసన్,సంయుక్త కార్యదర్శి యండి.రషీద్,కోశాధికారి కె.ధనరాజ్ హాజరైనారు.ఈ కార్యవర్గం 2022-2025 అనగా మూడు సంవత్సరాల పాటు అధికారం కలిగి ఉంటుందని కేంద్ర అధ్యక్షులు జి.జ్ఞానేశ్వర్ తెలిపారు.




# అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన సిడిపిఓ



**వెల్గటూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం ముత్తునూర్ గ్రామంలోని ఒకటి,రెండవ అంగన్వాడీ కేంద్రాలను ధర్మపురి ఐసిడిఎస్ సిడిపిఓ సంపాద కుమారి బుధవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సెంటర్ రికార్డులను నిశితంగా పరిశీలించారు.కేంద్రంలోని సరుకుల నిల్వలను తనిఖీ చేశారు.అనంతరం చిన్నారుల ఎత్తు బరువును తూకం వేయించి వాటికి సంబంధించిన వివరాలను రికార్డులో నమోదు చేశారు.అంగన్వాడీ టీచర్లు,సిబ్బంది సమయ పాలన పాటిస్తూ పూర్తిస్థాయిలో సేవలు అందించాలని సిడిపిఓ సూచించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అండాలు,అంగన్వాడీ టీచర్స్ జక్కాపురం రుక్మిణి,సంఘ ప్రేమలత ఉన్నారు.

# ఉత్తమ పనితీరుతో చిరకాల గుర్తింపు



**వీర్నపల్లి, ప్రభాతవార్త:** ఉత్తమ పనితీరుతో చిరకాల గుర్తింపు లభిస్తుందని ఎస్పీ రాహుల్‌హెగ్డే అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను బుధవారం తనిఖీ చేశారు. వార్షిక తనిఖీలో భాగంగా రికార్డులు, క్రైం రిజిస్టార్‌లు, కేసులు, జేడీ రిజిస్టార్‌లు, తనిఖీ చేశారు. సీసీ కెమెరాలు, నేరాల శాతాని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది కొరత ఉందని చెప్పగా కానిస్టేబుళ్లను కేటాయిస్తానని చెప్పారు. భూమి ఇవ్వగానే పోలీసు స్టేషన్ నిర్మాణానికి నిధుల కొసం ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ విశ్వప్రసాద్, సీఐ మొగిలి, ఎస్సై అపూర్వరెడ్డి, ఎస్సై రాజిరెడ్డి, సిబ్బంది రమణారెడ్డి, చందు, బాబు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఓసిపి 3లో ఘనంగా వార్షిక రక్షణ పక్షోత్సవాలు



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి స్థాయి 53వ వార్షిక రక్షణ పక్షోత్స వాలను సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని ఓసిపి 3 కృషి భవన్‌లో బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి రక్షణ కమిటీ కన్వీనర్, జీఎం ఐఅండ్‌పిఎం టి.శ్రీనివాస్ రావు, ఏరియా జీఎం ఎ.మనోహర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగా కంపెనీలోకి వస్తున్న యువ ఉద్యోగులకు రక్షణ సూత్రాలపైన అవగాహణ పెంచాల్సిన బాధ్యత సీనియర్ ఉద్యోగులు, సూపర్ వైజర్స్ పైన ఉంటుందని, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధిస్తూ సంస్థ అభివృద్ధికి పాటు పడాలని తెలిపారు. అనంతరం అతిథులు ఉద్యోగులతో కలిసి రక్షణ ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, గని ప్రాజెక్ట్ అధికారి జి.మోహన్ రెడ్డి, రక్షణ కమిటీ మెంబర్స్ క్రిష్ణయ్య, వి.మురళీధర్ రాజు, బిఎస్‌వి ప్రసాద్ రావు, రఘు కుమార్, గని మెనేజర్ డి.రమేష్, ప్రాజెక్ట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్, రక్షణాధికారి భరత్ కుమార్, ఓసిపి 3 అధికారులు, సంక్షేమాధికారి సురేందర్, ఉద్యోగులు, యూనియన్ నాయకులున్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ ఫ్లాగ్ డే కార్యక్రమం

### - అమరుల త్యాగాలు స్పూర్తివంతమన్న అధికారులు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పోలీస్ అమరవీరుల సంస్మరణలో భాగంగా జిల్లా ఎస్పీ సింధూ శర్మ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో,వివిధ పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీస్ అమరుల త్యాగాలను స్మరిస్తూ ఫ్లాగ్ డే సందర్భంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు పోలీస్ విధులు,పోలీసులు ఉపయోగిస్తున్న టెక్నాలజీ, ఆయుధాలు,పోలీస్‌స్టేషన్ ఆవరణ,,ఎస్‌హెచ్‌ఓ రూం, స్టేషన్ రైటర్, లాక్ అప్స్,రిసెప్షన్,ఇంచార్జి రూమ్,టెక్‌టీం రూం, తదితర పరిసరాలను, విహెచ్‌ఎఫ్ వైర్లెస్‌సెట్,ఆన్లైన్లో చూపించి వారు నిర్వహిస్తున్న విధుల గురించి విధ్యార్థిని, విద్యార్థులకు వివరించారు .పోలీస్ స్టేషన్లో ధరఖాస్తు రాగానే విచారణ చేసి ఏ విధంగా కేసు నమోదు చేయడం





జరుగుతుంది. నిందితులను అరెస్టు చేయడం, కేసు పరిశోధన చేయడం,త దితర అంశాల గురించి వివరించడం జరిగింది. ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో వేగంగా వెళ్లే వాహనాలను గుర్తించి చాలనాలు విధించే పద్ధతి షీ టీమ్ పైన అవగాహన కల్పించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన ఉపనస్ కార్యక్రమంలో ఆర్ఐ అడ్మిన్ వామనమూర్తి మాట్లాడుతూ పోలీస్ శాఖలో వినియోగించే ప్రతి ఆయుధం పట్ల విద్యార్థులలో అవగాహన కల్పించడం లక్ష్యంగా ఓపెన్ హౌస్ ప్రతి ఏటా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పలు రకాల ఆయుధాలు, వాటిపేర్లు, వినియోగం, గురించి వివరించారు. ప్రజల సేవ కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలను మరువలేనివని, వారి త్యాగాలను స్మరిస్తూ ఉండాలని అన్నారు.

# సింగరేణి అధికారుల నిర్లక్ష్యం..?

### - కార్మికులను అనధికారికంగా వాడుకున్నారు

### - బయటకి పొక్కడంతో కార్మికులను బలి చేశారు

**రామగిరి, అక్టోబర్19, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియలో కొన్ని నెలలుగా అనధికారికంగా ఇద్దరు జనరల్ మంజ్దూర్ కార్మికులను కార్మికుల సంక్షేమంకు సంబంధించిన వైద్యశాఖ (ఆర్జీ3 డిస్పెన్స రీలో) ఎలాంటి అనుభవం లేకుండానే వినియోగించుకున్నారు. అది కాస్తా బయటకి పొక్కడంతో "వార్త దినపత్రిక" ఆగస్టు30నే ప్రముఖంగా ప్రచురించి బయటకు తీసుకచ్చింది. అనంతరం నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులకు మట్టి అట్టకుండా తప్పించుకొని ఇద్దరు కార్మికులను బలి చేశారని కార్మికుల్లోంచి, కార్మిక సంఘాల నాయకుల్లోంచి గుసగుసలు గుప్పుమంటున్నాయి. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఏపిఎలోని ఇద్దరు జనరల్ మంజ్దూర్ కార్మికులకు ఏఎల్‌పి మ్యాన్‌వేలో మాస్టర్లు వేశాక గనిలో విధులు కేటాయించాల్సి ఉంటుంది. కానీ ఆ విధంగా చేయకుండా అనధికారికంగా కార్మికుల సంక్షేమంకు సంబంధించిన ముఖ్యమైన వైద్యశాఖలో ల్యాబ్, రక్త పరీక్షల వద్ద, వివిధ పనుల్లో ఏలాంటి అనుభవం లేకున్న నెలలుగా వాడుకున్నారు. అయితే ఆ కార్మికులు కుడా నెలలుగా కరోన తీవ్ర స్థాయిలో ప్రబిలిన సమయంలో కూడా అకింత భావంతో విధులను నిర్వహించారు. అనంతరం జరిగిన పరిణామాలతో వార్తలో ప్రముఖంగా ఈ వైద్యశాఖలో (ఆర్జీ3 డిస్పెన్స రీలో) ఎలాంటి అనుభవం లేకుండా కార్మికులను అనధికారికంగా వాడుకుంటున్నారని, ఈ క్రమంలో డిస్పెన్స రీలోకి నిత్యం పలువురు కార్మికులు వివిధ ఆరోగ్య సమస్యలపై వస్తారు.? అలాంటప్పుడు ఎలాంటి అనుభవం లేని కార్మికులను ఏ విధంగా నెలలుగా డిస్పెన్స రీలో వివిధ భాగాల్లో విధులు నిర్వహింస్తున్నారని ఓ కథనంను ప్రచురించడంతో మారుసటి రోజు నుంచి ఆ ఇద్దరు కార్మికులను ఏఎల్‌పిలోనే విధులు నిర్వహించేలా చర్యలు




తీసుకున్నారు. అయితే గత నెలలుగా ఏలాంటి డిప్యూటేషన్‌కు అనుమతులు లేకుండానే అదే విధంగా ఆ ఇద్దరు మంజ్దూర్ కార్మికులకు ఎలాంటి అనుభవం సంబంధిత శాఖకు సంబంధించిన సర్టిఫికేట్స్‌లు లేకుండా ల్యాబ్, రక్త పరీక్షల విభాగాల్లో తదితర విభాగాల్లో వాడుకున్నారు. అయితే ఈ విధంగా నెలలుగా వినియోగించిన అధికారులపై, అదే విధంగా కార్మిక సంక్షేమంకు సంబంధించిన వైద్యశాఖలో ఇంత తుంతు జరిగిన నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై ఇప్పట్టి వరకు చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యమేంటో.? సంస్థ నుంచి వేల రూపాయలను నెలనెల జీతం తీసుకుంటూ ఏసి రూముల్లో కుర్చున్న సంబంధిత విభాగంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో.? మరో కథనం ద్వారా బయటకు తీసుకద్దాం.

**అందుబాటులోకి రాని ఆర్జీ3,ఏపిఎ అధికార ప్రతినిధి:** సంబంధిత పై అంశంపై ఆర్జీ3,ఏపిఎ అధికార ప్రతినిధి (పర్సనల్ డిజియం) విలాస్ శ్రీనివాస్ పొద్దార్‌ను బుధవారం సాయంత్రం 6 గంటల సమయంలో సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

# సింగరేణి డైరెక్టర్ (పా)ను కలిసిన ఐఎన్‌టియుసి బృందం



**గోదావరిఖని , ప్రభాతవార్త:** గోదావరిఖనిలో సింగరేణి డైరెక్టర్ (పా)తో ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ నాయకత్వంలో యూనియన్ నాయకుల బృందం మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వారిని కోరారు. ఏప్రిల్ 19, 20న సింగరేణి యాజమాన్యంతో జరిగిన చర్చల్లో 9 డిమాండ్‌లను అంగీకరించిన యాజమాన్యం అమలు చేయకపోవడంపై నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. మెడికల్ అటెండెన్స్ రూల్స్ మార్చాలని, సిపిఆర్‌ఎంఎస్‌లో లోపాలను సరిదిద్దాలని, కొత్త బొగ్గు గనులను ప్రారంభించాలని, అనుబంధ పరిశ్రమలు నెలకొలపాలని, రామగుండం ప్రాంతంలో సున్నపు రాయి అందుబాటులో ఉందని, విద్యుత్, బొగ్గు, జలవనరులు అందుబాటులో ఉన్నందున సిమెంట్ ప్యాక్టరీలు ఏర్పాటు చేయాలని, సింగరేణిలో మహిళా కార్మికులకు సౌకర్యవంతమైన రక్షణతో కూడిన ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ట్రేడ్‌మెన్స్ కార్మికులు 5 సంవత్సరాలలో 60 అంబ్సెంట్స్ ఏసిన వారి ప్రమోషన్స్ నిలుపుదల చేయాలనే నిబంధనను తొలగించి వారికి ప్రమోషన్స్ కల్పించాలని, అన్ని ఏరియాలలోని ఆసుపత్రులలో వార్డు అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని కోరగా, సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌లు సిద్ధంశెట్టి రాజమౌళి, పి.ధర్మపురి, సెక్రటరీ జనరల్ కాంపెల్లి సమ్మయ్య, వైస్ ప్రెసిడెంట్ పసునూటి రాజేందర్, జాయింట్ జనరల్ సెక్రటరీ వంగా లక్ష్మీపతి గౌడ్, ఆర్జీ 1 కో ఆర్డినేటర్ కె.సదానందం, మందమర్రి వైస్ ప్రెసిడెంట్ దేవీ భూమయ్య, నాయకులు కుక్కల ఓదెలు, కె.శివ తదితరులున్నారు.

# ఆత్మకూర్ అటవీప్రాంతం సరిహద్దు సర్వే చేసే వరకు పొడు భూముల సర్వే నిలిపివేయాలని కలెక్టర్‌కు వినతి



**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :** మెట్‌పల్లి మండలంలోని ఆత్మకూర్ గ్రామ రెవెన్యూ పరిధిలోని రంగారావుపేట ఫారెస్ట్ బీట్ ప్రాంతంలో సరిహద్దు బౌండరీ సర్వే చేయించడం కోసం పొడు భూముల సర్వేను నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు ఆత్మనగర్ గ్రామ సర్పంచ్ జరుపుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆత్మనగర్ గ్రామ(ఆత్మకూర్ రెవెన్యూ) పరిధిలోని రంగారావుపేట ఫారెస్ట్ బీట్‌లో గ్రామ అటవీ ప్రాంతంలో గత కొన్ని రోజులుగా రంగారావుపేట రెవెన్యూ పరిధిలోని గ్రామాల తండాల నుండి పొడు భూములు చదును చేస్తే పట్టాలు వస్తాయి అనే దుష్ప్రచారంతో అటవీ ప్రాంతంలో వందల ఎకరాలు కబ్జా చేస్తూ, రాత్రిపూట పెద్ద పెద్ద వాహన యం త్రాంగాలతో చదును చేస్తూ గ్రామ సరిహద్దు ప్రాంతాల్లో భయానిక పరిస్థితిని సృష్టిస్తున్నారాన్నారు. ఇట్టి పరిస్థితిలో ఆత్మనగర్ ఆత్మకూర్ వాసూలు కూడా కొంత మంది వ్యవస్థమీద, అటవీశాఖ మీద నమ్మకం పోయి మేము కూడా చదును చేసుకుంటామని మాకు భూములు కావాలని వందలాది మంది అటవీ ప్రాంతంలోకి వెళ్ళే ప్రయత్నాలు చేస్తున్నారాన్నారు. ఈ కారణంగా ఆర్డీఓ, అటవీ శాఖ ఆధికారులు, తహసీల్దార్, సిఐలు సమీక్ష చేసి వారితో సమావేశం ఏర్పాటు చేసి పొడు భూములు అక్రమంగా సాగు చేసి కఠిన చర్యలు తప్పవని నచ్చజెప్పారాని ఆత్మకూర్ రెవెనూ య ప్రాంతంలోని రంగారావుపేట ఫారెస్ట్ బీట్ అటవీ సరిహద్దు సర్వే చేసి బౌండరీ చూపించాలని కోరుతూ పొడు భూముల సర్వే నిలిపి వేయాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలెపు నీల, ఉపసర్పంచ్ విజయ్, బండ రాజేంధర్, మైసారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**రామడుగు ప్రభాతవార్త** తపాలశాఖ అందిస్తున్న పోస్టల్ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రామడుగు పోస్టల్ శాఖ సబ్ పోస్ట్‌మాస్టర్ అజ్మత్ అలీ కోరారు. పోస్టల్ శాఖ ద్వారా అందిస్తున్న బీమా సౌకర్యంపై బుధవారం మండల కేంద్రంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టాటా జనరల్ ఇన్సు రెన్స్ ద్వారా 399, 299 రూపాయల బీమా పాలసీలను తపాల శాఖ అందుబాటులోకి తీసుకువచ్చిందని దీంతో ఏదైనా అకస్మత్తుగా రోడ్డు ప్రమాదాలు పాముకాటు, గుండెపోటు, విద్యుద్ఘాతంతో మృత్యువాత పడటం జరిగితే పది లక్షల రూపాయల వరకు బీమా పరిహారం బాదిత కుటుంబానికి అందుతుందని అన్నారు. అనంతరం పోస్టల్ ఇన్సూరెన్స్ పై అవగాహాన కల్పించారు. రామడుగు సుధాకర్, జవ్వాజి అజయ్, బిరెడ్డి సంతోష్‌రెడ్డి, మాడిశెట్టి గంగాధర్, రామడుగు జగన్, తదతరులు పాల్గోన్నారు.



## అభివృద్ధి పనులకు భూమిపూజ

రుద్రంగి, ప్రభాతవార్త :



రుద్రంగి మండల కేంద్రంలోని 1వ ఎంపిటిసి పరిధిలో 3వ వార్డులో మండల ప్రజాపరిషత్ నిధులతో సీసీ, డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎంపీపీ గంగం స్వరూపారాణి మహేష్, జడ్పీటీసీ గట్ల మీనయ్యలు బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే రమేష్‌బాబు సహకారంతో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను క్రమ పద్ధతిలో నెరవేరుస్తామని, ఇంటింటికి సీసీ రోడ్డు అవసరమైన చోట డ్రైనేజీలు నిర్మిస్తామన్నారు. రుద్రంగి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు జమీల బేగం, ఎంపిటిసి మంచె లావణ్య రాజేశం, మాజీ జడ్పీటీసీ అంబటి గంగాధర్, వార్డు సభ్యులు చెప్యాల గణేష్, మ్యాకల రాజేందర్, దువ్వాక వనిత గంగాధర్, గొళ్ళెం సరిత నర్సింగ్, బిఆర్ఎస్ నాయకులు తలారి నర్సయ్య, దయ్యాల కమలాకర్, కొడకంటి శ్యామ్, తర్రె గంగారెడ్డి, కంటే రెడ్డి, పూదరి శ్రీనివాస్, పోగుల నర్సయ్య, గెంటే ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా జిల్లా రజక సంఘం అధ్యక్షుడు

- ఆర్థికసాయం అందించిన దుబ్బాక రమేష్

తంగళపల్లి, ప్రభాతవార్త :



సిరిసిల్ల పట్టణానికి చెందిన ఓ నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం అందజేసి అండగా నిలిచారు రాజన్న సిరిసిల్ల జిల్లా రజక సంఘం అధ్యక్షులు దుబ్బాక రమేష్. సిరిసిల్ల పట్టణానికి చెందిన రాములు గత నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా, నిరుపేద కుటుంబానికి చెందిన వారి పరిస్థితి తెలుసుకున్న దుబ్బాక రమేష్ రూ.5 వేలు ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా రమేష్‌కు రజక సంఘం నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు బాలయ్య, యూత్ అధ్యక్షుడు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## పీడీఎస్ బియ్యం పట్టుకున్న ఎస్ఐ వెంకటేశ్వర్లు

**రేషన్ బియ్యం దందా చేస్తే పీడీ యాక్ట్ నమోదు చేస్తాం**

ముస్తాబాద్, ప్రభాతవార్త :



మండలంలోని బదనకల్ గ్రామంలో చెంద్రం అనే వ్యక్తి బుడగజంగాల కాలనీలో నిర్మాణంలో ఉన్న భవనంలో అక్రమంగా రేషన్ బియ్యాన్ని నిల్వ చేయగా సాధారణ తనిఖీల్లో భాగంగా అటువైపుగా వెళ్ళిన పోలీసుల తనిఖీల్లో నిల్వ చేసిన సుమారు ఆరు క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యం పట్టుబడడంతో స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పిడిఎస్ బియ్యం కొనడం, అమ్మడం నేరమని అక్రమ దందా చేస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేస్తాం కాబట్టి అక్రమంగా పీడీఎస్ బియ్యం దందా ఎవరూ చేయవద్దని సూచించారు.

## జమ్మికుంట మార్కెట్ చైర్‌పర్సన్‌గా అంబాల లతకుఅవకాశం కల్పించాలి

జమ్మికుంట, ప్రభాత వార్త:



ఉత్తర తెలంగాణలోనే అతి పెద్ద వ్యవసాయ మార్కెట్ అయిన కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్‌పర్సన్‌గా ఎస్‌సి మహిళా రిజర్వేషన్ అయినందున జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన తన సతీమణి అంబాల లత ప్రభాకర్ (ప్రభు)లకు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్‌పర్సన్‌గా అన్ని అర్హతలు ఉన్నాయని, అవకాశం కల్పించాలని టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల ప్రభాకర్ బుధవారం ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల ప్రభాకర్ మాట్లాడుతూ.... తను 27 సంవత్సరాలుగా ఆర్టిస్టుగా, జర్నలిస్టుగా, డప్పు వాయిద్య గిన్నిస్ బుక్ రికార్డ్, దళిత రత్న అవార్డు గ్రహీతగా, జాతీయ క్రీడాకారునిగా, సామాజిక కార్యకర్తగా ఈ ప్రాం తంలో ఉన్నటువంటి వ్యవసాయ సోదరులకు సుపరిచితులని, వ్యవసాయం పై పూర్తి అవగాహన కలిగిన వ్యక్తిగా వివిధ రకాల సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పేద ప్రజలకు ఆకలి తీర్చేందుకు బియ్యం పంపిణీతో పాటు వారికి దుస్తులు పేద విద్యార్థులకు విద్యకు సంబంధించిన నోట్ బుక్స్, స్కూల్ యూనిఫాం పంపిణీ చేయడం జరిగిందన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక, కమలాపూర్, హుజురాబాద్, శంకరపట్నం, సైదాపూర్, పెద్దపల్లి జిల్లా ఓదెల, కాల్వ శ్రీరాంపూర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి, టేకుమట్ల, చిట్యాల రైతు సోదరులతో సంబంధాలు ఉన్నాయని, కావున తనకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఎంపిపి దొడ్డే మమత ప్రసాద్, టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం హుజురాబాద్ నియోజకవర్గ నాయకులు అంబాల రాజు, యువ నాయకులు బండారు ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డికి ఫోటో పెయింటింగ్‌ను బహుకరించిన అంబాల ప్రభాకర్

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖ ఆర్టిస్టు అంబాల ప్రభాకర్ (ప్రభు) తను గీసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ఫోటో ఆర్ట్ పెయింటింగ్‌ను ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డికి బహుకరించారు. కొన్ని సంవత్సరాలుగా సుపరిచితులు కావడం వలన అభిమానంతో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ఆర్ట్ పెయింటింగ్ ను గీసి బుధవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు అందజేశారు. తన ఆర్ట్ పెయింటింగ్ ను చూసి మురిసిపోయిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ప్రముఖ ఆర్టిస్ట్ అంబాల ప్రభాకర్ (ప్రభు)ను అభినందించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు అంబాల రాజు, దొడ్డే దుర్గా ప్రసాద్, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియుటిఎస్ ఆధ్వర్యంలో ముమ్మరంగా సభ్యత్వాల సేకరణ

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలంలోని పలు ప్రభుత్వ ఉన్నత ప్రాథమికోన్నత పాఠశాలలో పిఆర్‌టియుటిఎస్ ఆధ్వర్యంలో బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ... 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలుతో పాటు, పాఠశాలల్లో స్కావెంజర్ల నియామకం జరిపేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యల పట్ల సంఘం ఆధ్వర్యంలో కూడా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆనంద రావు, రాష్ట్ర నాయకులు ఏవి రాజు, శ్రీనివాస్, మండల శాఖ రత్నాకర్ రావు, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు సత్తయ్య, మహేందర్, కిషోర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిసి కెమెరాలు అమర్చిన ప్రభుత్వం

శంకరపట్నం, ప్రభాత వార్త:

శంకరపట్నం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కరీంనగర్ జిల్లా డిఎంహెచ్ఓ ఆధ్వర్యంలో ప్రభుత్వం అందించబడిన సిసి కెమెరాలను జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలో పర్యవేక్షణలో భాగంగా శంకరపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గదులలో మూడు సిసి కెమెరాలను అమర్చారు. ఈ విషయాన్ని మండల వైద్య అధికారి మాట్లాడుతూ... ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న, అనారోగ్యానికి గురైనా పర్యవేక్షణకు అలాగే వైద్య సిబ్బంది పనివేళలను పర్యవేక్షించడానికి జిల్లా అనుసంధానికి అమర్చబడినవని వైద్యాధికారి వివరించారు. గ్రామాల్లో ప్రజలకు సీజనల్ వ్యాధులు పట్ల జాగ్రత్త వహించాలని దగ్గు, జ్వరం, జలుబు లాంటివి వ్యాపిస్తే కిత్స నిమిత్తం వెంటనే మండల వైద్య కేంద్రాన్ని ఆశ్రయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఏఎన్ఎంలు, నర్సులు, ల్యాబ్ సిబ్బంది, ఐసా వర్కర్స్ పాల్గొన్నారు.

## పోతిరెడ్డిపల్లికి యోగ కేంద్రం మంజూరు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి ఆధ్వర్యంలో 6 లక్షల నిధుల వ్యయంతో యోగా కేంద్రం మంజూరు అయిన పత్రాన్ని బుధవారం హన్మకొండ ప్రాంతీయ కార్యాలయంలో ఆర్‌డిడి రవి నాయక్, ఎస్‌డి సుల్తానాలు డాక్టర్ రవి కుమార్ అందజేశారు. యోగా కేంద్రం మంజూరు పట్ల ఎంపిటిసి రాంచందర్, గ్రామ సర్పంచ్ అనూష సతీష్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.

## ఆస్తులు పంపిణీ చేయడం లేదంటూ కత్తితో దాడి

చందుర్తి, ప్రభాతవార్త :

ఆస్తులు పంపిణీ చేయడం లేదంటూ తండ్రిపై కొడుకు కత్తితో దాడి చేసిన సంఘటన చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం ఎన్గల్ గ్రామానికి చెందిన పల్లి ఎల్లయ్యపై కుమారుడు పర్శరాములు భూమి పంపకం చేయడం లేదంటూ కత్తితో తండ్రిపై దాడి చేశాడు. దీంతో తండ్రి కుమారుడిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. గాయపడ్డ ఎల్లయ్యను వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## యువకుడి కిడ్నాప్ కేసులో నిందితుల అరెస్ట్

ధర్మపురి, ప్రభాతవార్త :

ధర్మపురికి చెందిన సంగి నరేష్ అనే యువకుడిని ఈ నెల 17న కిడ్నాప్‌కు పాల్పడిన ఐదుగురు నిందితులను బుధవారం స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నిందితులను, నిందితులు వాడిన ఆయుధాలు, వస్తువులను ప్రవేశపెడుతూ స్థానిక సీఐ కోటేశ్వర్ కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. బాధితుడు సంగి నరేష్‌తో నిందితుల్లో ఏ1 అయిన పంబాల యుగేందర్‌కు గతంలో పెట్రోల్ బంక్ నిర్వహణలో లావాదేవీలు ఉండేవని దాంతో ఇద్దరి మధ్య కక్షలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. యుగేందర్ తన మిత్రులైన తుమ్మ ఉపేందర్, శ్రవణ్, అస్లాం, అశ్విన్‌లు ఒక పథకం ప్రకారం నరేష్‌ను కిడ్నాప్ చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ నెల 17న నరేష్ పూజలు నిర్వహించుకోవడం కోసం పూజారి అయిన అశ్విన్ ఇంటికి ఉదయం వేళలో వెళ్లాడు. పూజ నడుస్తుండగా, యుగందర్, ఉపేందర్, శ్రవణ్‌లు నరేష్‌ను బంధించి కారులోకి నెట్టేసి కిడ్నాప్ చేశారు. రాత్రి వరకు తాళ్లతో బంధించి మూతికి ప్లాస్టర్ వేశారు. అలాగే రాత్రి 9 తర్వాత నక్కలపేట ఇందిరమ్మ కాలనీ నుండి కారులో నరేష్‌ను ఎక్కించుకుని వెళ్తుండగా అంతకు ముందే బంధువులు, స్నేహితులు నరేష్ కోసం గాలిస్తుండగా, కుసునూరు పల్లె వద్ద నరేష్‌ను తీసుకెళ్తున్న కారు కనిపించడంతో వారు అడ్డుకున్నారు. దాంతో సమాచారం అందుకున్న తమ పోలీసు సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారని సిఐ పేర్కొన్నారు. కిడ్నాప్‌కు గురైన నరేష్‌ను విడిపించి నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. వారి నుండి కత్తితో పాటు కిడ్నాప్‌కు ఉపయోగించిన తాళ్లు, ప్లాస్టర్, రాళ్ల అదుపులోకి తీసుకుని అరెస్టు సందర్భంగా చూపించారు. కాగా ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపిస్తున్నట్లు తెలిపారు. సిఐ వెంట ఎస్ఐ కిరణ్ కుమార్, సిబ బ్బంది ఉన్నారు.



## ఆర్ఎఫ్‌సిఎల్ జాబ్స్ మాఫియాపై సిబిఐ విచారణ జరిపించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్)లో జరిగిన జాబ్స్ మాఫియాపై కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సిబిసిఐడి లాంటి సంస్థలచే విచారణ జరిపించాలని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు డిమాండ్ చేశారు. గోదావరిఖని పట్టణంలో జరిగిన ఒక బహిరంగ సభలో ఆయనతోపాటు రాష్ట్ర మాజీ మంత్రి, ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డితో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అనేక అవినీతి, చట్ట వ్యతిరేక పనులు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ ప్రాంతంలో ఆర్ఎఫ్‌సిఎల్ ఫ్యాక్టరీలో జాబ్స్ మాఫియాతోపాటు ఇసుక, బూడిద మాఫియా కూడా జరుగుతుందని వారు తీవ్రంగా ఆరోపించారు. గతంలో ఏనాడు లూని విధంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అవినీతి కార్యక్రమాలు పెరిగి పోయాయని వారు వాపోయారు. స్థానిక టిఆర్ఎస్ నాయకులు అవినీతికి తెరలేపారని ఆరోపించారు. ఆర్ఎఫ్‌సిఎల్‌లో అమాయక నిరుద్యోగుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేసి కోట్ల రూపాయలు అక్రమంగా కూడబెట్టారని,



ఇక్కడి అవినీతిపై సిబిసిఐడి సంస్థ వారిచే సమగ్రంగా విచారణ జరిపించాలని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా నిజాయితీ ఉండి అంగీకరించి తమపై వచ్చిన ఆరోపణలను నిర్ధారించుకోవడానికి టిఆర్ఎస్ స్వచ్ఛందంగా ముందుకు రావాలని అన్నారు.

## రాజీవ్ రహదారిపై స్పెషల్ డ్రైవర్ నిర్వహించిన ట్రాఫిక్ ఎస్ఐ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రామగుండం నగర పాలక ఏరియాలోని జీఎం టర్నింగ్‌లో ప్రమాదాల నివారణలో భాగంగా ట్రాఫిక్ ఎస్ఐ నాగరాజు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి, డిసిపి రూపేష్ ఆదేశాల మేరకు నగర పాలక సంస్థ కమీషనర్ సుమన్ రావు, ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్ సూచనలతో జీఎం ఆఫీస్ టర్నింగ్ రాజీవ్ రహదారిపై వాహనదారులకు ఇబ్బంది కాకుండా ఉన్న మొక్కలను తొలగించారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్‌తో పాటు త్రిబుల్ డ్రైవింగ్ చేస్తున్న వాహనదారులను పట్టుకున్నారు. కార్యక్రమంలో ఎఎస్ఐ వెంకటేశ్వర్ బాబు, వెంకటేష్, నరేష్, అశోక్, మహేందర్, రాధాక్రిష్ణ తదితరులున్నారు.

## గొల్లపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

### ఎన్ఎస్ఎస్ విద్యార్థుల శ్రమదానం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవాపతక విద్యార్థులు బుధవారం శ్రమదానం కార్యక్రమాన్ని చేపట్టారు. కళాశాల పరిసర ప్రాంతాలలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి, పరిసరాలను శుభ్రం చేశారు. కళాశాలకు వెళ్లే రోడ్డుకు ఇరువైపుల దట్టమైన పిచ్చి మొక్కలు వ్యాపించి ఉండి, ప్రయాణికులకు ఇబ్బందికరంగా ఉండటం గమనించిన కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ శ్రమదాన కార్యక్రమాన్ని చేపట్టి పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఏనుగుల మల్లయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రేమిడి మల్లారెడ్డి, కళాశాల లెక్చరర్లు తిరుపతి, వెంకటకృష్ణా రెడ్డి, తిరుపతి, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్, రాజకుమార్, రాంప్రసాద్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## బహిరంగ సభకు తరలిన గౌడసంఘం నాయకులు

జఫర్‌గడ్,అక్టోబరు 19, ప్రభాతవార్త:

యాదగిరిగుట్టలో కల్లుగీత కార్మికసంఘం ఆధ్వర్యంలో జరుగు బహిరంగసభకు జఫర్‌గడ్ మండలం నుంచి పలు గ్రామాల నుంచి గౌడసంఘం నాయకులు భారీగా తరలివెళ్లారు. కల్లుగీత కార్మికసంఘం అధ్యక్షులు గడ్డంరాజుగౌడ్, గౌరవ అధ్యక్షులు మెరుగు నరసింహాగౌడ్, జిల్లా సహాయకార్యదర్శి నాని యాదగిరిగౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి భారీ ఎత్తున కల్లుగీత కార్మికులు బయలుదేరడం జరిగింది. ఉప్పుగల్లు, కూనూరు, జఫర్గడ్ తిమ్మంపేట తమ్మడపల్లి ఐ, సూరారం, తీగారం, షాపెల్లి తమ్మడపల్లి (జీ) ఓబులాపురం హిమ్మత్‌నగర్, జఫర్‌గడ్ గ్రామాల కల్లుగీత కార్మికసొసైటీ అధ్యక్షులు కార్యదర్శులు, డైరెక్టర్ల ఆధ్వర్యంలో సుమారుగా 500మంది గీతకార్మికులు బహిరంగసభకు తరలివెళ్లారని తెలిపారు. కార్యక్రమంలో కేజీకెఎస్ మండల గౌరవ అధ్యక్షులు మేరు నరసింహం, కార్యదర్శి తాళ్లపల్లి మహేందర్, జిల్లా సహాయ కార్యదర్శి నాని యాదగిరి, నాయకులు సుభాష్, పట్టపురు కృష్ణ, సతీష్, పులిశ్రావణ్‌కుమార్, చిర్ర చందర్, మెరుగు మహేందర్, బుర్ర తిరుపతి, బుడగ కృష్ణ, మెరుగు ఎల్లగౌడ్ తదితరులు తరలివెళ్లారు.



## ఖర్గే ఘన విజయం పట్ల టిపిసిసి కార్యదర్శి ఆది శ్రీనివాస్ హర్షం

వేములవాడ, ప్రభాతవార్త :



అఖిల భారత కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్ష ఎన్నికల్లో రాజ్యసభ సభ్యులు మల్లికార్జున్ ఖర్గే ఘన విజయం సాధించడం పట్ల వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచారి జ, టిపిసిసి కార్యదర్శి ఆది శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. అపార అనుభవం, పరిపాలన దక్షిత కలిగిన ఖర్గే నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా మరింత బలపడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో మాత్రమే అందరికీ అవకాశాలు వస్తాయనే దానికి ఖర్గే అధ్యక్ష విజయమే నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీలోనే అత్యంత ప్రజాస్వామ్యం ఉంటుంది అనడానికి ఈ ఎన్నికల

## ఆన్‌లైన్‌లో వ్యాస రచన పోటీలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర విద్యార్థులు తెలంగాణ పోలీసు నిర్వహించే ఆన్‌లైన్ వ్యాస రచన పోటీల్లో పాల్గొనేందుకు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఇందులో రెండు విభాగాలుగా నిర్వహించబడుతాయని, 5 నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులుకు రోడ్డు ప్రమాదాలను నివారించడంలో పౌరుల పాత్ర, రెండవ విభాగంలో డిగ్రీ, ఆపై విద్యార్థులకు సైబర్ నేరాలను నిరోధించడంలో పౌరులు, పోలీసుల పాత్రపై వ్యాస రచన పోటీలు ఉంటాయని తెలిపారు. ఈ వ్యాసాన్ని ఆన్‌లైన్‌లో సమర్పించేందుకు లింక్‌పై సమ్మిట్ చేయాలని, పేరు, తరగతి, ఇతర వివరాలను నమోదు చేయాలని, వ్యాసాన్ని పేర్కొన్న ప్రదేశంలో పదాల పరిమితి మించకుండా సమర్పించాలని, వ్యాసాన్ని సమర్పించేందుకు ఈ నెల 24 చివరి తేదీ అని పేర్కొన్నారు. జిల్లా, కమీషనరేట్‌లో ఎంపిక చేసిన ఉత్తమ మూడు వ్యాసాలకు సంబంధిత పోలీస్ సూపరింటెండెంట్, కమీషనర్లు బహుమతులు ప్రదానం చేస్తారని తెలిపారు. ఆ వ్యాసాలను సంబంధిత జిల్లా కమీషనరేట్ అధికారిక సోషల్ మీడియా పేజీలో పోస్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్ అందజేత

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



మండలంలోని గొల్లపల్లి గ్రా మానికి చెందిన గాండ్ల రాం చంద్రయ్య ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా 18వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్ మంజూరు అయ్యింది. ఈ మేరకు జడ్పి చైర మ్రన్ పుట్ట మధూకర్ ఆదేశాలతో బుధవారం తెరాసా నాయకులు స్వయంగా వారి ఇంటికి వెళ్లి చెక్కు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు చిగు లు భూమయ్య, నాయకులు మేకల కొంరయ్య, గుమ్మడి కొంరయ్య, అర్కటి మోహన్, పోసాని గట్టయ్య, జిల్లాల సతీష్ ఉన్నారు.

## రాజీవ్ రహదారిపై స్పెషల్ డ్రైవర్ నిర్వహించిన ట్రాఫిక్ ఎస్ఐ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

రామగుండం నగర పాలక ఏరియాలోని జీఎం టర్నింగ్‌లో ప్రమాదాల నివారణలో భాగంగా ట్రాఫిక్ ఎస్ఐ నాగరాజు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి, డిసిపి రూపేష్ ఆదేశాల మేరకు నగర పాలక సంస్థ కమీషనర్ సుమన్ రావు, ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్ సూచనలతో జీఎం ఆఫీస్ టర్నింగ్ రాజీవ్ రహదారిపై వాహనదారులకు ఇబ్బంది కాకుండా ఉన్న మొక్కలను తొలగించారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్‌తో పాటు త్రిబుల్ డ్రైవింగ్ చేస్తున్న వాహనదారులను పట్టుకున్నారు.

# పోలీసుల రక్తదాన శిబిరానికి భారీ స్పందన

**- జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి**

ఆదిలాబాద్, ప్రభాతవార్త

అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షుతన మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం అమరవీరుల స్థూపం చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి అమరవీరులకు పూలతో నివాళులర్పించారు. జిల్లా పోలీసు అధికారులు సిబ్బందితో కలిసి స్వయంగా జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి రక్తదానం చేసి సిబ్బందికి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీసు స్టేషన్ నుంచి పోలీసు సిబ్బంది, ప్రజలు, ముఖ్యంగా ఆదిలాబాద్ పట్టణంలోని వివిధ వార్డులకు సంబంధించిన ప్రజలు ఉద్యోగులు 280 మంది పాల్గొని విజయవంతం చేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో తల సేమియా వ్యాధిగ్రస్తులకు రక్తం అవసరం ఎక్కువగా ఉన్నందున ఇలాంటి రక్తదాన శిబిరాల్లో ప్రజలు ముందుకు వచ్చి రక్తదానం చేయడం శుభ పరిణామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎస్ శ్రీనివాస్‌రావు, సి సమయ్ జాన్‌రావు, ఉట్నూర్ ఏఎస్పీ హర్షవర్ధన్, డీఎస్పీవి ఉమేందర్, మెడికల్ అధికారి రిమ్స్ డాక్టర్ రాజ్యలక్ష్మి, సీఐలు పి. సురేందర్, బి. రఘుపతి, కె.శ్రీధర్, కె.మల్లేష్ పాల్గొన్నారు.

**సీసీ కెమెరాల ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన..**

జిల్లా వ్యాప్తంగా సీసీ కెమెరాల ప్రాధాన్యతను జిల్లా ప్రజలకు వివరించి, వాటి ఏర్పాటుకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో గల సమావేశ మందిరంలో జిల్లా పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు స్టేషన్ పరిధిలోని ప్రతి గ్రామంలో సీసీటీవీ పరిధిలోకి వచ్చేలా చూడాలని అధికారులకు సూచించారు. గ్రామాలలో సంచరించి గ్రామ పెద్దలతో మాట్లాడి సీసీ కెమెరాలను ఏర్పాటుకు కృషి చేయాలని తెలిపారు. ఈనెలలో నమోదైన కేసుల వివరాలను, వాటి స్థితిగతులను, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను తెలుసుకొని న్యాయస్థానంలో ముద్దాయికి శిక్షపడేలా బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు ఎస్ శ్రీనివాస్‌రావు, డీఎస్పీ వి ఉమేందర్, పట్టణ సీఐలు కె. శ్రీధర్ పాల్గొన్నారు.





రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం, సర్టిఫికెట్ అందజేస్తున్న ఎస్పీ

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సేకరణ

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :

ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మల్ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బాటిల్స్‌ను సేకరించి స్థానిక మున్సిపల్ ఆఫీసులో అందజేశారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతీ ఒక్కరు పాటుపడాలని వారన్నారు. ఈ సందర్భంగా సేవాపథకం వాలంటీర్లు, ప్రోగ్రామ్ అధికారులు ఆర్.నాగేశ్వర్, సరిత రాణి ఆధ్వర్యంలో ఖాళీ స్థలంలో రద్దీ ప్రదేశాల్లో ప్లాస్టిక్ బాటిల్స్ సేకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్లు పాల్గొన్నారు.




సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను సేకరిస్తున్న దృశ్యం

## ఆయిల్ ఫామ్ మొక్కల కోసం దరఖాస్తు చేసుకోండి

బాసర,ప్రభాతవార్త

బాసర మండల పరిధిలోని రైతులు అయిల్ ఫామ్ మొక్కలు, బిందు సేద్యం రాయితీ కోసం దరఖాస్తులు చేసుకోవాలని బాసర ఏఈఓ అజయ్ తెలిపారు. రబీ సీజన్‌లో అయిల్ ఫామ్ మొక్కలు నాటేందుకు అవకాశం ఉందని అన్నారు. అయిల్ ఫామ్ పట్ల ఆసక్తి గల రైతులకు ప్రభుత్వం ద్వారా మొక్కలు, డ్రిప్ ఇరిగేషన్ కోసం రాయితీ ఉందన్నారు. ఆసక్తి గల రైతులు పట్టాదారు పాస్ బుక్, ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్ బుక్, ఒక ఫోటోతో వ్యవసాయ విస్తరణ అధికారికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రాథోడ్ రోహిత్ మృతిపై న్యాయ విచారణ జరిపించాలి

**- లంబాడా హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గోవింద్ నాయక్**

నిర్మల్, ప్రభాతవార్త :

హైదరాబాద్ ఇంజనీరింగ్ కాలేజ్‌లో చదువుకుంటున్న ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన రాథోడ్ రోహిత్ మృతి అనుమానస్పదంగా ఉందని, దీనిపై న్యాయ విచారణ జరిపించి దోషులను ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలని నిర్మల్ జిల్లా లంబాడా హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బాణావత్ గోవింద్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాదవ్ అశోక్ నాయక్‌లు జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. హాస్టల్‌లో ఉంటూ విధ్యనభ్యసిస్తున్న విద్యార్థి రెండు రోజుల నుంచి కనబడడం లేదని వారి తల్లితండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దగ్గర్లోని గండి మైసమ్మ వద్ద మృతదేహాన్ని కనుగొన్నారు. రోహిత్‌ను ఉద్దేశపూర్వకంగానే హత్య చేశారని, ఎంక్వైరీ చేసి బాధిత కుటుంబానికి 50 లక్షల పరిహారం, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం వచ్చేవిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ చర్యలు తీసుకోవాలని విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాథోడ్ రోహిదాస్ నాయక్ ఉమ్మడి జిల్లా ప్రచార కార్యదర్శి పాల్గొన్నారు.



ఆదిలాబాద్ వార్త



## గొర్రెల పంపిణీలో నగదు బదిలీ చేయాలి

**- మండల అధ్యక్షుడు మేకల రవికాంత్ యాదవ్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త

గొర్రెల పంపిణీలో నగదు బదిలీ చేయాలని తలమడుగు మండల అధ్యక్షులు మేకల రవికాంత్ యాదవ్ అన్నారు. బుధవారం మండల తహసీల్దార్‌కు రెండో విడత గొర్రెల పంపిణీ పథకంలో నగదు బదిలీ చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా రవికాంత్ యాదవ్ మాట్లాడుతూ గొల్ల కుర్మలను ఆర్థికంగా అభివృద్ధి పర్చడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన రెండో విడత గొర్రెల పంపిణీ పథకంలో మునుగోడు నియోజక వర్గంలో గొర్రెల పంపిణీలో నగదును అందజేస్తామని ఉత్తర్వులు జారీ చేశారని, దీనిని ఆదిలాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కల్లెం కరుణాకర్‌రెడ్డి, గొర్రెల కాపర్ల సహకార సంఘం మండల అధ్యక్షులు మేకల రవికాంత్ యాదవ్, వీడీసీ చైర్మన్ అసం రవీందర్, అభిరామ్ రెడ్డి, వార్డుమెంబర్ ఆనంద్, యాదవ్ గ్రామ అధ్యక్షుడు పిడుగు వెంకన్న, బడగరి శ్రీకాంత్, తిరుపతి, నారాయణ, రమాకాంత్, రాహుల్, కృష్ణయ్య, దేవన్న, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



## పత్తి పంట పరిశీలన

నేరడిగొండ, ప్రభాతవార్త

మండలంలోని బుగ్గారం గ్రామంలోని పత్తి పంటను బుధవారం మండల వ్యవసాయాధికారి భాస్కర్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు పంటలో అక్కడక్కడ కాయ కుల్లు తెగులు గమనించడం జరిగిందని పేర్కొన్నారు. నివారణకు లీటర్ నీటికి ప్రోపికొనజాల్ 1 మి.లీ లేదా హెక్సా కొనజాల్ 1 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని, రసం పీల్చే పురుగుల నివారణకు థాయోమితాక్స జాం 0.2గ్రా. లేదా అసిటమీప్రైడ్ 0.25గ్రా.లీ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. మరింత సమాచారం కోసం వ్యవసాయాధికారులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ జైపాల్, రైతులు పాల్గొన్నారు.

## ఉప ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే

ఆదిలాబాద్, ప్రభాతవార్త



నల్గొండ జిల్లాలోని మునుగోడు నియోజకవర్గంలో ఉప ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర ఆర్థిక, వైద్య రెడ్డి శాఖ మంత్రి హరీష్‌రావును బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, నాయకులు యాల్ల పోతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాంపూర్, మైసంపేట ప్రజలకు పునరావాసం ఏర్పాట్లు

**- జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

కవ్వాల్ పెద్దపులుల సంరక్ష కేంద్రం పరిధిలో ఉన్న కడెం మండలంలోని మైసంపేట, రాంపూర్ గ్రామాల ప్రజలను మైదాన ప్రాంతమైన కడెం మండలం మద్దిపడగలో పునరావాసం కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ అన్నారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్, అటవీశాఖ అధికారి సునీల్ హిరామత్, అదనపు కలెక్టర్‌లు హేమంత్ బోర్కడే, పి.రాంబాబులతో కలిసి మైసంపేట, రాంపూర్ గ్రామాలను మద్దిపడగకు పునరావాసంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ.. అటవీశాఖ భూమి 112 హెక్టార్లలో డి నోటిఫై చేసి కడెం మండలం మద్దిపడగలో పునరావాసం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 21వ తేదిన గ్రామ ప్రజలకు 15 లక్షల చొప్పున 7 కోట్ల 20 లక్షల రూపాయల 48 చెక్కులను, 5 హెక్టార్లలో 94 మందికి గృహనిర్మాణం కొరకు 107 హెక్టార్లలో వ్యవసాయ భూమి నచ్చన్ ఎల్లాపూర్ శివారులో పట్టాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలో ఆర్డీవో తుకారాం, ఎమ్మార్వో గజానన్, ఎఫ్‌డివో, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



ఎస్పీ, అదనపు కలెక్టర్‌లు, అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ

## విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలి

**- ఆర్జేడీ సత్యనారాయణరెడ్డి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

గవర్నమెంట్ స్కూళ్లలో విద్యార్థులకు మెరుగౌన విద్య అందించేందుకు టీచర్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆర్జేడీ సత్యనారాయణరెడ్డి సూచించారు. బుధవారం భైంసా పట్టణంలోనఇ పిప్రి, వానల్‌పాడ్ ప్రభుత్వ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్కూళ్లలో రికార్డులను పరిశీలించి స్టూడెంట్స్‌ను పలు ప్రశ్నలు వేసి జవాబులు రాబట్టారు. తెలుగు, ఇంగ్లీష్, గణితం సబ్జెక్టుల్లో విద్యార్థులకు కనీస సామర్థ్యాలు పెరిగేలా విద్యబోధన చేయాలన్నారు. గతేడాది కంటే ఈ యేడాది పరీక్షల్లో మెరుగైన ఫలితాలు రావాలని ఆదేశించారు. స్కూళ్లలో నెలకొన్న సమస్యలపై టీచర్లనఉ అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నా భోజనంపై ఆరా తీశారు. ఆయన వెంట ఎంఈవో సుభాష్, పీఆర్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి బివి రమణరావు, టీచర్లు గోపాల్, సిబ్బంది ఉన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ఆర్జేడీ సత్యనారాయణరెడ్డి



విద్యార్థినికి ప్రశంసాపత్రం, మెమోంటోను అందజేస్తున్న రామారావు పటేల్

## మరింత ఉన్నతస్థాయికి చేరాలి

**- డిసిసి అధ్యక్షులు రామారావు పటేల్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

కూచిపూడి, భరతనాట్యంలో విద్యార్థులు మరింత ఉన్నతస్థాయికి ఎదగాలని డిసిసి అధ్యక్షులు రామారావు పటేల్ పిలుపునిచ్చారు. ఇటీవల శ్రీశైలం దేవస్థానంలో భైంసాలోని శర్వాణి నృత్యానికేతన్ విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారు. బుధవారం విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. మన సంస్కృతి, సాంప్రదాయాలు భావితరాలకు అందించేలా నృత్యానికేతన్ నిర్వాహకురాలు శ్రీవాణి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఇక్కడి ప్రాంతానికి చెందిన రాధ రాజారెడ్డిలు భరతనాట్యం, కూచిపూడిలో ప్రదర్శనలు ఇచ్చి ప్రపంచ వ్యాప్తంగా పేరు తీసుకొచ్చారని, వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కుభీర్ మాజీ సర్పంచ్ అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ వార్త

## 21న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

నిర్మల్, ప్రభాతవార్త

21వ తేది శుక్రవారం రోజున జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ముఖ్య కార్యనిర్వహణ అధికారి సుధీర్ పత్రికా ప్రకటనలో తెలిపారు. జిల్లా సర్వసభ్య సమావేశం 21వ తేది ఉదయం 10.30 గంటలకు స్థానిక దివ్యా గార్డెన్‌లో నిర్వహించడం జరుగుతుందని, సంబంధిత నాయకులు, అధికారులు సర్వసభ్య సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.



## విద్యార్థులకు ఎనర్జీ డ్రింక్ పంపిణీ

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :

లయన్స్‌క్లబ్ ఆఫ్ నిర్మల్ ఆధ్వర్యంలో బుధవారం నిర్మల్ మండలం సిద్దిలకుంట ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎనర్జీ డ్రింక్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు వట్టి మల్ల నర్సయ్య, రీజినల్ చైర్‌పర్సన్ పి.గంగారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు భూమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు చెక్కుల పంపిణీ

ముథోల్,ప్రభాతవార్త

ముథోల్ మండలానికి గురువారం రోజున ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి రానున్నట్లు తహసీల్దార్ కె. శ్యామ్‌సుందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంఓలని జిఎం గార్డెన్‌లో ఉదయం 11 గంటలకు అర్హులైన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదిముబార్ చెక్కులు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణి చేయనున్నారని తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**- జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్**

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :

పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్ అన్నారు.గ్రీన్ ఛాలెంజ్‌లో భాగంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయం ఆవరణలో బుధవారం పోలీసు అధికారులతో కలిసి జిల్లా ఎస్పీ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హరితహారం కార్యక్రమాన్ని చేపట్టిందని, ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకుని మొక్కలు నాటాలని కోరారు. అనంతరం మాధాపూర్ డిసిపి కె.శిల్పవల్లి, డిప్యూటీ డైరెక్టర్ టిఎస్‌ఎ రాహుల్ గిరిధర్, భైంసా ఏఎస్పీ కిరణ్ ఖారేకు గ్రీన్ ఛాలెంజ్ విసిరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆపరేషన్ కేఆర్‌కె ప్రసాద్‌రావు, భైంసా ఏఎస్పీ కిరణ్ ఖారే, డిఎస్పీ జీవన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే

లోకేశ్వరం, ప్రభాతవార్త :

అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేయడంలో ముందంజ ఉందని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. లోకేశ్వరం మండల కేంద్రంలో బుధవారం లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రైతు వేదికలో ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కళ్యాణలక్ష్మితో పేద, మధ్యతరగతి యువతుల వివాహాలకు ప్రభుత్వ కానుక కింద లక్ష 116 రూపాయలు అందిస్తూ వారి కుటుంబాలకు భారం తగ్గిస్తుందని అన్నారు. బీఆర్‌ఎస్‌తో దేశ ప్రజలకు సుపరిపాలన అందించి సంక్షేమ పథకాలను విస్తరించడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ జాతీయ పార్టీని ప్రకటించారన్నారు. కేసీఆర్ భారతదేశంలోని నలుమూలల మార్పులు తేబోతున్నారని అన్నారు. ఇందులో భాగంగా 26 చెక్కులను 1,11,12876 కోట్లు పంపిణీ చేశారు. 19 సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జడ్పి చైర్మెన్ లోలం శ్యాంసుందర్, ఎంపిపి లలితా భోజన్న, తహసిల్దార్ సరిత, లోకేశ్వరం మండల టీఆర్‌ఎస్ మండల కన్వీనర్ కరిపె శ్యాంసుందర్, తెరాసా కార్యకర్తలు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



### భారతీయ ఔషధ ఉపయోగం, ప్రభావంపై

# జిల్లాలో ఆయుష్ సర్వే

**- జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త :

గణాంక మంత్రిత్వ శాఖ, నేషనల్ స్టాటిస్టికల్ కార్యాలయం ఆధ్వర్యంలో జిల్లాలో సిఎఎంఎస్ ఆయుష్ సర్వే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి తెలిపారు. కోవిడ్-19 నుండి 3 సంవత్సరాల విరామం తర్వాత 79వ జాతీయ గణాంక సర్వే ప్రారంభించడం జరుగుతుందని భారతీయ ఔషదం యొక్క ఉపయోగం, ప్రభావం గురించి ప్రజలలో అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఆయుష్ పరిధిలోని ఆయుర్వేద, యోగ, యునాని, సిద్ధ, హోమియోపతి, సోవా-రీగ్పా ప్రకృతి వైద్యంపై మొదటి విడతలో జులై నుండి సెప్టెంబర్ వరకు, 2 విడత అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు, 3వ విడత జనవరి-23 నుండి మార్చి 23 వరకు, 4వ విడతగా ఏప్రిల్ 23 నుండి జూన్ 23 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. లక్ష్యాలను సాధించేందుకు సర్వే



చేపట్టడం, సర్వే నిర్వహించేందుకు చర్యలు, శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, సెప్టెంబర్ 1 నుండి సర్వే బృందాలు ఏర్పాటు చేసామని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రూపొందించిన నిర్ణిత ప్రశ్నాపత్రాలను కాన్వాస్ చేయడానికి ఎంపిక చేసిన నివాసం, బ్లాక్‌లోని కుటుంబాలను సంప్రదించి స్థితిని తెలుసుకుంటారని తెలిపారు. భారతీయ ఔషధ వినియోగంపై కుటుంబాలు వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులకు సంబంధించి, గత రెండు సంవత్సరాలుగా కరోనా పరిస్థితులలో అనుభవాలను ఎదుర్కొన్న సందర్భంలో పూర్వీకుల చిట్కాలను వర్తింపజేయడం ద్వారా కోవిడ్-19 ను నిరోదించడంపై సేకరించిన డేటాను కంప్యూటరీకరించి, ప్రభుత్వానికి విధానాల రూపకల్పన కోసం ప్రదర్శన, సమగ్ర విశ్లేషణ కోసం అందించడం జరుగుతుందని తెలిపారు.



## షీ-టీమ్స్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త :

విమెన్ సెఫ్టీ వింగ్, తెలంగాణ స్టేట్ పోలీస్ సైబర్ క్రైమ్ అక్టోబర్ నెలలో సీ యువర్ సెల్ఫ్ టుగెదర్ వుయ్ మేక్ ఇట్ సేఫ్ ఇన్ సైబర్ అనే నినాదంతో కార్యక్రమంలో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ ఏహెచ్‌టియు షీ టీమ్స్ ఆధ్వర్యంలో సైబర్ క్రైం / ర్యాగింగ్ / ఇవిటీజింగ్ / పోక్సో / షీటీమ్స్ / బాల్య వివాహాలు, డ్రగ్స్ వలన కలుగు నష్టం / విమెన్ హెల్ప్‌లైన్ 181 / వర్క్ ప్లేస్ హర్రాస్మెంట్ / చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 / డయల్ 100 ఇంపార్టెన్స్‌లపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విద్యార్థులు తగు జాగ్రత్తగా ఉండాలని, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. మహిళలు ఆపదలో ఉన్నట్లయితే వెంటనే నిర్భయంగా డయల్ 100, 108, 1098, 181 సైబర్ క్రైం జరిగితే 1930 నెంబర్లకు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ ఆది మదుసూదన్, లచ్చన్న, షీటీం ఇంచార్జ్ ఎస్ఐ రాజేంద్రప్రసాద్‌లు కళాశాల ప్రిన్సిపల్, టీచర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

ముథోల్,ప్రభాతవార్త

మండలంలోని బోరేగామ్ గ్రామానికి చెందిన పెంటన్న ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీజేపి జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పడగంటి రమాదేవి బుధవారం రోజున వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారితో పాటు మండల అధ్యక్షులు పోతన్న, నాయకులు మధు, మురళి, తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న బీజేపి నాయకులు

## ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

ముథోల్, ప్రభాతవార్త



కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లి కాలుజారి చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన ముథోల్ మండలంలోని బోరిగాం గ్రామానికి చెందిన బుడ్డా సంజీవ్ (35) మంగళవారం మధ్యాహ్నం రాజన్న కుంటా చెరువు వద్దకు కాలకృత్యాలకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతిచెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి ఒక కూతురు, కొడుకు ఉన్నారు.



పరిచయం చేసుకుంటున్న క్రీడాకారులు నాయకులు అధికారులు

## ఫుట్‌బాల్ పోటీలు

మందమర్రి టౌన్, ప్రభాతవార్త :

మందమర్రి ఏరియా సింగరేణి హైస్కూల్ మైదానంలో వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ మరియు గేమ్స్ ఆధ్వర్యంలో 53వ డిపార్ట్‌మెంట్ ఫుట్‌బాల్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా కెకె డిస్పెన్సర్, ఎంఎం, డివైసిఎంఒ నాగేశ్వరరావు గారు హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగ క్రీడాకారులకు యాజమాన్యం మెరుగైన వసతులు కల్పిస్తుందని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో కంపెనీ లెవెల్ మరియు కోల్ ఇండియా స్థాయి పోటీలలో పాల్గొని బహుమతులు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు మేడిపల్లి సంపత్ మరియు బడికెల సంపత్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సత్యనారాయణ, సిఎంఒఏఐ అధ్యక్షులు డాక్టర్ రాజా రమేష్, స్పోర్ట్స్ హానరరి సెక్రటరీ సంఘమిత్ర, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ చిన్నయ్య, జనరల్ క్యాప్టెన్ ఓం నారాయణ, గ్రౌండ్ ఇంచార్జ్, ఎన్. తిరుపతి మరియు క్రీడాకారులు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త



## బాల్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెన్నులు, పుస్తకాల అందజేత

మందమర్రి టౌన్, ప్రభాతవార్త :

ఈ రోజు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విప్ చెన్నూరు శాసనసభ్యులు బాల్కసుమన్ పుట్టినరోజు సందర్భంగా మందమర్రిలోని స్టేషన్‌రోడ్డులో ఉన్నటువంటి మండల పరిషత్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు మరియు వెంకటాపూర్‌లోని మండల పరిషత్ పాఠశాలలోని విద్యార్థినీవిద్యార్థులకు బాల్క ఫౌండేషన్ ఏల్పుల కిరణ్ మిత్ర బృందం, సర్పంచ్ తిరుపతి మరియు హెడ్ మాస్టర్లు గణేష్ అరవిందల ఆధ్వర్యంలో పిల్లలకు పుస్తకాలు, పెన్నులు మరియు ఆట వస్తువులను పాఠశాలలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అబ్బర్ల మల్లేష్, బొద్దున విజయ్‌కుమార్, ఏల్పుల నోయెల్, కండ్లే రాజేష్, మామిడి క్రాంతి, పవన్, బొల్లి విజయ్, అటికేటి రాజు, రోహిత్ అభిలాష్‌లు పాల్గొని పుట్టిన రోజు వేడుకలు ఆనందోత్సవాలతో నిర్వహించడం జరిగింది.

## పదో తరగతి విద్యార్థులకు స్కూల్ కిట్ల పంపిణీ

లక్షెట్టిపేట, ప్రభాతవార్త :



లక్షెట్టిపేట పురపాలక పరిదిలోకి ఇటిక్యాల ప్రభుత్వ జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో చదువుతున్న 30 మంది పదో తరగతి విద్యార్థులకు వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ రావు స్కూల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలనే ఉద్దేశ్యంతో బ్యాగులు, నోట్‌బుక్‌లతో కూడిన ఈ కిట్లను అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు హరిగోపాల్, ప్రభాకర్, లక్ష్మణ్, మధూకర్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాట్ ఫలితాలలో మందమర్రి శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

మందమర్రి టౌన్, ప్రభాతవార్త



మందమర్రి శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు క్యాట్ లెవెల్-1 మాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ విభాగంలోని పరీక్షలలో ఉతీర్ణత సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎ. నవీన్‌కుమార్ మాట్లాడుతూ...మాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ విభాగంలో 23 మంది విద్యార్థులు అర్హత సాధించారని తెలిపారు. అర్హత సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపల్ ఎ. నవీన్‌కుమార్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ నాగేశ్వర్‌రావు, సి బ్యాచ్ ఇంచార్జ్ రమేష్‌బాబు, ప్రైమరీ ఇంచార్జి సునీత ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ తిరుమల, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వీరిని పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీ విద్య, చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, డిజియం జి. లక్ష్మణ్ రావు, ఆర్.ఐ.ఎం. రాజు, ఎజడ్‌పీసీ కోటేశ్ రావులు, మందమర్రి శ్రీ చైతన్య స్కూల్ సిబ్బందిని విద్యార్థులను అభినందించారు.

# కుప్పకూలిన అందవెల్లి వంతెన..

**- ఇబ్బందుల్లో ప్రయాణికులు**

కుమ్రం భీం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలంలోని అందవెల్లి వంతెన బుధవారం తెల్లవారుజామున కూలిపోయింది. ప్రజలు ఎవరు లేని సమయంలో వంతెన కూలిపోవడంతో ఎంతో ప్రాణపాయం తప్పిపోయింది. భారీ వర్షాల కారణంగా కుంగిపోయి ఉన్న వంతెనకు ముందస్తుగా అధికారులు వంతెనపై నుండి ప్రజలు ఎవరు వెళ్లకుండా రెండు దిక్కుల గోడకట్టి ప్రయాణాలను నిలిపివేశారు. అప్పటి నుండి ప్రజలు, విద్యార్థులు, రైతులు వారి అవసరాలకు వాగు దాటాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 2003-04 సంవత్సరంలో ఈ వంతెన నిర్మించి ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. 20 సంవత్సరాలు కూడా పూర్తి కాకుండానే ఇట్టి వంతెన కూలిపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల వాగును నాటు పడవ సహాయంతో దాటుతున్న క్రమంలో అది బోల్తాపడి విద్యార్థులు, ప్రయాణికులు వరద ప్రవాహం ఎక్కువగా లేకపోడంతో ప్రాణాలతో బయటపడ్డారు. ప్రతీనిత్యం ఈ మార్గం గుండా దహెగాం, భీమిని మండలాల నుండి కాగజ్‌నగర్‌కు ప్రజలు, వ్యాపారులు, విద్యార్థులు ప్రయాణిస్తుంటారు. వంతెన తెగిపోవడంతో కాగజ్‌నగర్‌కు వెళ్లాలంటే వీరికి తిప్పలు తప్పడం లేదు. దహెగాం మండల ప్రజలు కాగజ్‌నగర్‌కు వెళ్లాలంటే పెంచికల్‌పేట్ మీదుగా వెళ్లాల్సి వస్తుంది. వీరికి ఈ ప్రయాణం దూరభారం, ప్రయాసతో కూడుకున్నప్పటికి తప్పనిసరి పరిస్థితుల్లో వెళ్లకతప్పడం లేదు. కూలిపోయిన వంతెనను బుధవారం సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కాసం శ్రీనివాస్, ఆర్‌అండ్‌బి అధికారులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. అధికారులు త్వరగా టెండర్ల ప్రక్రియ పూర్తిచేసి వంతెన నిర్మించి తమ కష్టాలు తీర్చాలని ఆయా మండలాల ప్రయాణికులు కోరుతున్నారు.





## 27న జడ్పి సర్వసభ్య సమావేశం

ఆసిఫాబాద్‌రూరల్, ప్రభాతవార్త

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 27న నిర్వహిస్తున్నట్లు జడ్పి సీఈఓ రత్నమాల ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఓడిపల్లి ఫంక్షన్‌హాల్‌లో ఉదయం 11 గంటలకు నిర్వహించే ఈ జడ్పి సమావేశానికి గౌరవ సభ్యులు, సంబంధిత శాఖ అధికారులు తమ నివేదికలతో సకాలంలో హాజరు కావాలని కోరారు.

## విద్యార్థుల్లో కనీస అభ్యాసన సామార్థ్యాలను పెంపొందించాలి

**- మండల విద్యాధికారి ఎం వెంకటేశ్వర స్వామి**

తిర్యాని, ప్రభాతవార్త

తిర్యాని మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో నిర్వహిస్తున్న తొలిమెట్టు ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని తిర్యాని మండల విద్యాధికారి ఎం వెంకటేశ్వర స్వామి ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం మండలంలోని దుగ్గాపూర్ ప్రాథమిక పాఠశాలను ఎంఈవో వెంకటేశ్వర స్వామి మండల ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి సెడ్మకి రాముతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న తొలిమెట్టు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. విద్యార్థుల అభ్యాసన సమార్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ఆకర్షించే విధంగా బోధనకు అనుకూలంగా తరగతి గదులను తయారు చేసుకోవాలన్నారు. బోధనలో తప్పని సరిగా బోధనోపకరణాలను ఉపయోగించాలన్నారు. తొలిమెట్టుకు సంబంధించిన ఆగస్టు, సెప్టెంబర్ నెలల విద్యార్థుల ప్రగతిని ఈనెల 22వ తేదిలోగా స్టూడెంట్ లర్నింగ్ యాప్‌లో మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులందరూ తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ఉపాధ్యాయులందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి విద్యార్థుల్లో ఆశించిన అభ్యాసన సామార్థ్యాలు పెంపొందించేలా కృషి చేయాలని ఆయన కోరారు.



## పోషకాహార లోపరహితగా మార్చాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్**

కుమ్రం భీం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో గల జన్కాపూర్‌లోని జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా సంక్షేమ అధికారి సావిత్రి ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన చిరుధాన్యాల వినియోగం, పోషకాహారం వంటల శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మిషన్ సంపూర్ణ పోషన్ కార్యక్రమంలో భాగంగా 40 మంది అంగన్‌వాడీ టీచర్లు ప్రత్యేక చిరుధాన్యాల వంటలపై శిక్షణ తీసుకున్నారని, ఒక్కొక్క అంగన్‌వాడీ టీచర్ 25 కేంద్రాల్లో చిరుధాన్యాలపై శిక్షణ అందించాలని కొర్రలు, సామలు, రాగులు, జొన్న వంటి చిరుధాన్యాలను కేంద్రాల్లో వండేలా చూడాలని జిల్లాలో 40 సెక్టార్లలోని ప్రతీ సెక్టార్‌లో 25 మంది అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, సూపర్‌వైజర్లు, సీడీపీఓలతో చిరుధాన్యాల వంటను వారి పరిధిలోని మహిళల సమక్ష్యంలో వాటి ఉపయోగం తెలిసే విధంగా వంటలపై శిక్షణ అందించాలని అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు ఒక్కపూట పోషకాలతో కూడిన ఆహారం అందించడం జరుగుతుందని, ఇంటి వద్దకూడా పోషక విలువలతో కూడిన తీసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో తీవ్ర పోషకాహారలోపం, తక్కువ పోషకాహారం లోపం కల్గిన పిల్లలను గుర్తించి నిర్ధిత గడువులోగా వారి ఆరోగ్య స్థితిలో మార్పులు తీసుకొచ్చి పోషకాహార లోప సంఖ్యను సున్నాకు తీసుకొచ్చే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని వచ్చే జనవరిలోపు ఎలాంటి పోషకాహారలోప కేసులు నమోదు కాకుండా చూడాలని, న్యూట్రిగార్డెన్‌పై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని సీడీపీఓలు, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, అధికారులు పాల్గొన్నారు.

## షెడ్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని వినతి

ఆసిఫాబాద్, ప్రభాతవార్త

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆత్రం సక్కుకు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కెరమెరి మండలం ధనోరా గ్రామ పంచాయతీ పరిధిలోని కోలాం గ్రామ ప్రజలు తమ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అదే విధంగా గ్రామంలోని జంగుబాయి ఆలయంలో బోర్‌వెల్‌ను నిర్మించాలని, షెడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే గ్రామంలో నెల కొన్న సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని అన్నారు. కెరమెరి ఎంపిపి పెందూర్ మోతీరాం, కోలాం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## నేడు లేండిజాలకు జడ్పిచైర్‌పర్సన్, ఎమ్మెల్యే రాక

జైనూర్, ప్రభాతవార్త

మండలంలోని జెండాగూడా గ్రామ పంచాయతీలోని లేండిజాల గ్రామానికి గురువారం జడ్పిచైర్‌పర్సన్ కోవలక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు రానున్నట్లు మండల ఎంపిపి కుమ్ర తిరుమల, రాయిసెంటర్ సార్మేడి, మెస్రం బాదిరావులు తెలిపారు. గ్రామంలో కుమ్రం భీం విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి హాజరు కానున్నట్లు తెలిపారు. జడ్పిచైర్మన్, ఎమ్మెల్యేతో పాటు ఆదిలాబాద్ జడ్పిచైర్మన్ రాథోడ్ జనార్ధన్, మాజీ ఎంపి గోడాం నగేష్, ఐటిడీపి చైర్మన్ కనక లక్కెరావులు హాజరవుతున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## వ్యక్తి ఆత్మహత్య

తిర్యాని, ప్రభాతవార్త

తిర్యాని మండలంలోని సుంగాపూర్ గ్రామానికి చెందిన ఐలవేని మల్లేష్(35)అనే వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తిర్యాని ఎస్సై చుంచు రమేష్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం మృతుని భార్య గత తొమ్మిది సంవత్సరాల క్రితం పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకోగా ఆమె బంధువులు ఆమె మృతికి భర్త మల్లేష్ కారణమని తిర్యాని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు అయింది. కాగా ఈ కేసు త్వరలో విచారణకు విచారణకు రానునండంతో తనకు ఎక్కడ శిక్ష పడుతోందని భయాందోళనలకు గురై మంగళవారం రాత్రి ఇంట్లో అందరూ నిద్రిస్తున్న సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుని తల్లి ఐలవేణి మల్లక్క ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## నేడు పోలీసుల ఆధ్వర్యంలో మహారక్తదాన శిబిరం

వాంకిడి, ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలీసులు మహారక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు వాంకిడి సీఐ శ్రీనివాస్, ఎస్ఐ దీకొండ రమేష్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వాంకిడి పోలీస్ ఆధ్వరనంయలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్నారన్నారు. మండల ప్రజలు, యువకులు, అధిక సంఖ్యలో హాజరై రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## స్వయం సహాయ సంఘాలు ఆర్థికంగా ఎదగాలి

ఆసిఫాబాద్, ప్రభాతవార్త

స్వయం సహాయ సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదగాలని ఆసిఫాబాద్ ఎంపిపి మల్లికార్జున్ ఆకాంక్షించారు. బుధవారం ఆసిఫాబాద్ మండలంలోని రౌటసంకపల్లి గ్రామంలో మహిళా సంఘాల సభ్యులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. స్వయం సహాయ సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తుందని తెలిపారు. మహిళలు ఆర్థిక చేయూత సాధించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. స్వయం సహాయ సంఘాలకు ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో అభివృద్ధి చెందాలని కోరారు. అనంతరం పర్శనంబాల పాఠశాలను సందర్శించారు. అక్కడ విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శశికళ, ఎంపీఓ ప్రసాద్, ఏపీఓ చంద్రశేఖర్, సర్పంచ్ విమల కిష్టయ్య, వైస్ ఎంపిపి మంగ పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.



మహిళలతో మాట్లాడుతున్న ఎంపీపీ మల్లికార్జున్

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలి

**- గర్భిణీల నమోదు వంద శాతంకు పెంచాలి**

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



**సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** జిల్లాలో బర్త్ ప్లానింగ్‌పై వైద్యాదికారులు ప్రత్యేక ఫోకస్ పెట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. బుదవారం సాయంత్రం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్‌లో వైద్య ఆరోగ్య శాఖ పథకాలపై జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కాన్పులు జరగాలని తెలిపారు. సాదారణ ప్రసవాలు పెంచేందుకు తొలి కాన్పులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. క్రమం తప్పకుండ పురోగతిపై సమీక్ష సమావేశాలు నిర్వహించాలన్నారు. సాద్యమైనంత ఎక్కువగా ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగేలా చూడాలని క్షేత్ర స్థాయిలో ఇప్పటికే ఆశా, అంగన్‌వాడి, ఆరోగ్య కార్యకర్తల సమన్వయంతో ప్రతి గర్భిణీ వివరాలను నమోదు చేస్తున్నారని తెలిపారు. రెండో నెల నుంచి కాన్పు జరిగే వకు గర్భిణీ ఆరోగ్య స్థితిపై ఆరోగ్య శాఖ పర్యవేక్షణ కొనసాగేలా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణీకు ఏఎన్‌సి నమోదు సందర్భంలో సాదారణ ప్రసవం అయ్యేలా కౌన్సిలింగ్ చేయలన్నారు. జిల్లాలో వైరల్ పీవర్ కేసులు మాత్రమే నమోదు అవుతున్నాయని డెంగ్యూ, టైపాయిడ్, చికెన్ గున్యా లాంటి కేసులు, నీటి కలుషితం వల్ల వచ్చే సీజనల్ వ్యాధులు చెబుతున్నారని తెలిపారు. వానకాలంలో సీజనల్ వ్యాదులపై వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. నవంబర్ నెలాఖరు వరకు డ్రై డే కార్యక్రమాలు క్రమం తప్పకుండ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. లార్వా అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి పారిశుద్య కార్యక్రమాలను తప్పకుండ జరిగేలా చూడలన్నారు. జ్వర పీడితులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను హైరిస్క్ ప్రాంతాలను గుర్తించి దోమ లార్వా నిర్మూలన కార్యక్రమాలు, పారిశుద్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అలాగే జిల్లాలో క్షయ వానయది బాదితులను గుర్తించేందుకు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని వాటికి విస్రృత ప్రచారం కల్పించాలని పెర్కొన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో టిబీ నిర్ధారణ అయిన కేసులను ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించి వారికి మెరుగైన చికిత్స అందించాలన్నారు. జిల్లాలో గర్భిణీ నమోదు 90 శాతంకు పైగా ఉందని, గర్భదారణ జరిగిన మూడు నెలల్లోగా మహిళలను గుర్తిసేనత వారి హెల్త్ ట్రాక్ చేయవచ్చని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటి వరకు 90 శాతం మేర నమోదు చేస్తున్నారని దీనిని వంద శాతంకు పెంచాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సంక్షేమ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సామ్ ఎనిమీక్ అడోల్ సేంట్ గర్ల్స్ కేసులను ఆన్‌లైన్‌లో నమోదు చేయలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాదికారి డాక్టర్ సుమన్ మోహన్‌రావు, జిల్లా డిప్యూటి వైద్యాదికారులు డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ రజిత, ఎంసిహెచ్ ప్రోగ్రాం ఆపీసర్ డాక్టర్ మీనాక్షి, ఇమ్యూనైజేషన్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ మహేష్, ఆయుష్ వైద్యాదికారి డాక్టర్ నీరజ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాదికారులు, సబ్ సెంటర్ ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

# రైతులకు శుభవార్త చెప్పిన సిఎం కేసీఆర్

**- సన్న వరి ధాన్యానికి రూ. 2500**

**- 30 శాతం తేమ ఉన్న ధాన్యాన్ని సైతం కొనుగోలుకు గ్రీన్ సిగ్నల్**

**- ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**

**జమ్మికుంట, ప్రభాత వార్త:** తెలంగాణ సిఎం కేసీఆర్ రైతులకు శుభవార్త చెప్పారని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. జమ్మికుంట పాత వ్యవసాయ మార్కెట్ నూతన భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన అనంతరం ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ... సిఎం కేసీఆర్ రైతు కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి అని, రైతుల బాధలు ఆయనకు తెలుసునని అన్నారు. అందుకే రైతులు పండించిన సన్న వరి ధాన్యానికి రూ. 2500 ప్రభుత్వ మద్ధతు ధరతో కొనుగోలు చేయనున్నట్లు సిఎం కేసీఆర్ ప్రకటించినట్లు ఆయన తెలిపారు. 30 శాతం తేమ ఉన్న వరి ధాన్యాన్ని సైతం ప్రభుత్వ మద్దతు ధరలకు కొనుగోలు చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి



రాజేశ్వర్ రావు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, ఎంపిపి దొడ్డే మమత ప్రసాద్, జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరాం శ్యాం, కేడిసిసిబి వైస్ చైర్మన్ పింగిళి రమేష్, మార్కెట్ చైర్మన్ వాల బాలకిషన్‌రావు, వైస్ చైర్మన్ టంగుటూరి రాజ్‌కుమార్, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, మాజీ మార్కెట్ చైర్మన్‌లు పొల్నేని సత్యనారాయణ రావు, తుమ్మేటి సమ్మిరెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు కనపర్తి లింగారావు, దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య, మనోహార్ రావు, మార్కెట్ కార్యదర్శి రెడ్డి నాయక్, మున్సిపల్ కౌన్సిలర్లు, మార్కెట్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణ, కేసులు ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయి

**- జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే**

**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :** నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్దే అన్నారు. ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని అల్మాస్‌పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన 10 సీసీ కెమెరాలను సిరిసిల్ల డీఎస్పీ, సిఐ, ఎస్ఐ, గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులతో కలిసి ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అన్ని గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి గ్రామంలో విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించే అవకాశం ఏర్పడుతుందని, ఒకవేళ దొంగతనం జరిగినా సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవచ్చని చెప్పారు. టి ఫైబర్ ద్వారా కొత్తగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు మరియు అన్ని గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సీసీ కెమెరాలను జిల్లా పోలీసు కార్యాలయంలో ఉన్న కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. దీని ద్వారా ఎక్కడైనా ట్రాఫిక్ వయిలెన్స్ చేసినా కమాండ్ కంట్రోల్ నుండే జరిమానా విధించడం, ఏదైనా గ్రామంలో, పట్టణంలో ఎల్ అండ్ వో, ట్రాఫిక్ సమస్య తలెత్తినా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించడం ద్వారా సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రతిఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. ఎల్లారెడ్డిపేట పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచులు తమ గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. గ్రామంలో 10 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినందుకు కృషిచేసిన దాతలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ విశ్వప్రసాద్, సీఐ మొగిలి, ఎస్ఐ శేఖర్, గ్రామ సర్పంచ్ రాదారపు పుష్పల, ఎంపీపీ పిల్లి రేణుక, పాలకవర్గం, గ్రామస్తులు పాల్గొన్నారు.





# మీ సేవ ద్వారా మెరుగైన సేవలు అందించాలి

**- అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మీ సేవ ద్వారా పొరపాట్లకు తావు లేకుండా మెరుగైన సేవలు అందించాలని అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ తెలిపారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ జిల్లాలోని మీ సేవా కేంద్రాల యాజమానులు, ఆపరేటర్‌లతో సమావేశం ఏర్పాటు చేసి మీ సేవ ద్వారా చేస్తున్న కార్యకలాపాలపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో ధరణి ద్వారా రైతుల సమస్యలను పరిష్కరించడంలో సహాయ, సహకారాలు అందించాలని, మీ సేవ ద్వారా మెరుగైన సేవలు అందించాలని, దరఖాస్తు చేయు సందర్భంలో దరఖాస్తుదారునికి సమస్యను సానుకూలంగా విని, ఆ సమస్య పరిష్కారంకు సంబంధించి సరైన దరఖాస్తుతో జత చేస్తున్న డాక్యుమెంట్‌లను సరిచూసుకొని, దరఖాస్తులు తిరస్కరణ కాకుండా అప్లోడ్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ నర్సింహమూర్తి, పెద్దపల్లి తహశీల్దార్ సుధాకర్, సూపరింటెండెంట్ సునీత, ఈడిఎం కవిత, మీ సేవ ఆపరేటర్‌లు తదితరులున్నారు.

# అంకిత భావంతో విధులు నిర్వర్తించాలి

**- జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే**

మొదటి పేజీ తరువాయి...



తొలుత స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ రికార్డులు తనిఖీ చేశారు. రిసెప్షన్ జీడీ ఎంట్రీ తదితర రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. గత మూడు సంవత్సరాలుగా నమోదవుతున్న కేసులు అండర్ ఇన్వెస్టిగేషన్స్‌లో ఉన్న సీడీ ఫైల్స్, పెండింగ్ ట్రయల్‌లో ఉన్న సీడీ ఫైళ్లను గ్రీవ్ కేసులలో ఉన్న సీడీ ఫైళ్లను పరిశీలించారు. స్టేషన్‌లో సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫంక్షనల్ వర్టికల్ వారీగా విధులు నిర్వహిసు_న్న సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో రోల్ క్లారిటీ గోల్డ్ క్లారిటీ ప్రతిఒక్కరికి తెలిసి ఉండాలన్నారు. ప్రజల రక్షణకై అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలన్నారు. సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి క్రైమ్ రేట్ తగ్గించాలన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలని ఎస్ఐ మహేష్‌కు సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ విశ్వప్రసాద్, సిఐ మొగిలి, సిబ్బంది పాల్గొన్నారు.

